వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 2, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




### పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిపై

## వెంటనే చర్య తీసుకోవాలి...



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే నిధులు రికవరి చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ఐజేయూ నాయకులు వినతిపత్రం అందించారు.

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త

2 లో..

### వరద సహాయక చర్యలకు

# సిద్ధంగా ఉండాలి...

### సీఎం రేవంత్ రెడ్డి

2 లో..


- వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి
- 24X7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- భారీ వర్షాలు, వరద సహాయంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు, వరద సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల, పొంగులేటి, జూపల్లి, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

### తహసిల్దార్ కార్యాలయంలో వేధిస్తున్న

## సిబ్బంది కొరత..!



- కీలక పోస్టులు ఖాళీలతో పాలన సాగధీత
- ఖాళీ పోస్టులను నింపాలని కలెక్టర్‌కు వేడుకోలు
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

మల్హార్‌రావు, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని తహసిల్దార్ కార్యాల యంలో సిబ్బంది కొరతతో ఖాళీ కుర్చీలు దర్శనమి స్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ మల్హార్ రావు హత్య అనంతరం తాడిచర్ల కేంద్రంగా కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాల యాన్ని మావోయిస్టులు తగలబెట్టడంతో భద్రతా కారణాల దృష్ట్యా 1997వ సంవత్సరంలో తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయా లను మంథనికి తరలించడం జరిగింది. అప్పటినుండి భూములకు సంబంధించిన, విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల కోసం దూర ప్రాంతమైన మంథని చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడ్డ మండల ప్రజలకు దాదాపు 15 16 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో 2014వ సంవత్సరం తాడిచర్లకు కార్యాలయాలను తరలించారు.

2 లో..



# పరకాల నెత్తుటి గాధకు 78 ఏళ్లు!

పోరుగడ్డపై మాననీ గాయం... చెరగని ముద్ర అది మరో జలియన్ వాలాబాగ్ !

సెప్టెంబర్ 2, అమరయోధుల దినం !

పరకాల

**ప్రభాత వార్త :** నాటి రజాకార్ల రాచరిక పాలనకు విరోచితంగా పోరాడిన పరకాల నెత్తుటి చరిత్రకు 78 ఏళ్లు నిండాయి. పరకాల పాత తాలూకా పరిధిలో నిజాం రజాకార్ల దాష్టికాలు, దౌర్జన్యాలు ఎక్కువ. నిజాం పాలన కాలంలో పరకాల ప్రాంతం కరీంనగర్ జిల్లాలో ఉండేది. ఎన్నో ఏళ్లుగా ఓర్పు, సహనం వహించిన రైతాంగ జనం భూమి కోసం, భుక్తి కోసం, బానిస దాస్య శృంఖలాల విముక్తి కోసం ఓవెత్తున ఎగిసివ డిన బావుటా, ఉద్యమం ఉత్తుంగ తరంగమైంది. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి పరకాలకు వచ్చిన వారిపై అందిన తప్పుడు సమాచారంతో రజాకార్ల కలుపుల్లో 22 మంది యోధులు అమరుల య్యారు. ఆ అమర యోధులు ప్రతి ఎదలో సజీవులు. సెప్టెంబర్ 2 అమర యోధుల దినం. పరకాల ప్రాంత ఆత్మబంధువులు. అందుకే సెప్టెంబర్ 2 ఇప్పటికీ వారిని స్మరించుకుంటూ నివాళులు ఘటించడం ఆనవైతిగా వస్తుంది...

2వ పేజీలో...

### పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిపై

# వెంటనే చర్య తీసుకోవాలి...

**హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్ 1. ప్రభాత వార్త**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే నిధులు రికవరి చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ఐజేయూ నాయకులు వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో ఐజెయూ అధ్యక్షకార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, కృష్ణకుమార్ రెడ్డి, నాగరాజు, బండారి ప్రమోద్, సర్వేశ్వర్, రాకేష్, రవి, తదితరులు కలెక్టరేట్ లో కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలసి ఫిర్యాదు చేశారు. క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లులతో సామరస్య పూర్వకంగా పలుమార్లు సమావేశాలను అన్ని యూనియన్ల బాధ్యులు, క్లబ్ బాధ్యులతో కలసి ఉమ్మడిగా నిర్వహించినా వారు పెడచెవిన పెట్టడంతో వారిపై చట్టపరమైన చర్యలకు ఆ సమావేశం సిఫార్సు చేసిందని, ఆ నిర్ణయాలను వారు ధిక్కరించటంతో విధిలేని పరిస్థితుల్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందని వివరించారు. అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసు విషయంలో చొరవ తీసుకుని వారి నుండి నిధుల రికవరీ అయ్యేలా చూసి క్లబ్‌కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తిచే సేందుకు నిర్ణయించామని కలెక్టర్ కు వివరించారు. తక్షణమే నిధులు రికవరీ చేయించాలని కోరారు. ఈ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.




### తహసిల్దార్ కార్యాలయంలో

# వేధిస్తున్న సిబ్బంది కొరత..!

**కీలక పోస్టులు ఖాళీలతో పాలన సాగధీత..**

**ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు..**

**ఖాళీ పోస్టులను నింపాలని జిల్లా కలెక్టర్ కు వేడుకోలు..**

**మల్హర్ రావు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ మల్హర్ రావు హత్య అనంతరం తాడిచర్ల కేంద్రంగా కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయాన్ని మావోయిస్టులు తగలబెట్టడంతో భద్రతా కారణాల దృష్ట్యా 1997వ సంవత్సరంలో తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయా లను మంథనికి తరలించడం జరిగింది. అప్పటినుండి భూములకు సంబంధించిన, విద్యార్థులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల కోసం దూర ప్రాంతమైన మంథని చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడ్డ మండల ప్రజలకు దాదాపు 15 16 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో 2014వ సంవత్సరం తాడిచర్లకు కార్యాలయాలను తరలించారు. కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని సంతోషపడే లోపే కార్యాలయాలలో కీలక పోస్టులైన రెండు గిర్దవర్, సర్వేయర్ మరియు సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండడంతో వీఆర్ఏ లుగా చేసి బదిలీపై వచ్చిన ఉద్యోగుల తో కార్యాలయాన్ని వెళ్లదీస్తున్నారు. దీంతో వివిధ గ్రామాల నుండి సమస్యల తో వస్తున్న ప్రజలకు పనులు కాకపోవడం, కార్యాలయంలో సంబం ధించిన అధికారులు లేకపోవడంతో ఆఫీసు చుట్టూ ప్రదక్షిణలు చేయవలసిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు కార్యాలయంలో కంప్యూటర్లు, ఇతర పరికరాల కొరత కూడా ఉన్నట్లు సమాచారం. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లే ప్రజలకు కనీస అవసరాలైన మంచినీరు, మరుగుదొడ్లు, కూర్చోవడానికి కుర్చీలు లేని పరిస్థితి కార్యాలయంలో చూడవచ్చు. దీనిపై ఇప్పటికైనా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి ఖాళీ పోస్టులలో అధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### వరద సహాయక చర్యలకు

# సిద్ధంగా ఉండాలి...

## సీఎం రేవంత్ రెడ్డి

**వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

**సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి**

**24x7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**భారీ వర్షాలు, వరద సహాయంపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు, వరద సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 732 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్!!బీ రోడ్లు, జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల 577 రీలీ ల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు, 8.95 కోట్ల విలువ గల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బతిన్నాయని అన్నారు.సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలన్కి, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నెత్తుటి గాథకు 78 ఏళ్లు!

### పోరుగడ్డపై మాననీ గాయం...

### చెరగని ముద్ర అది మరో జలియన్ వాలాబాగ్ !

### సెప్టెంబర్ 2, అమరయోధుల దినం !

**పరకాల ప్రభాత వార్త :** నాటి రజాకార్ల రాచరిక పాలనకు వీరోచితంగా పోరాడిన పరకాల నెత్తుటి చరిత్రకు 78 ఏళ్లు నిండాయి. పరకాల పాత తాలూకా పరిధిలో నిజాం రజాకార్ల దాష్టికాలు, దౌర్జన్యాలు ఎక్కువ. నిజాం పాలన కాలంలో పరకాల ప్రాంతం కరీంనగర్ జిల్లాలో ఉండేది. ఎన్నో ఏళ్లుగా ఓర్పు, సహనం వహించిన రైతాంగ జనం భూమికోసం, భుక్తి కోసం, బానిస దాస్య శృంఖలాల విముక్తి కోసం ఓవెత్తున ఎగిసిం డిన బావుటా, ఉద్యమం ఉత్తుంగ తరంగమైంది. త్రివర్ణ పతాకాన్ని ఎగుం వేయడానికి పరకాలకు వచ్చిన వారిపై అందిన తప్పుడు సమాచారంతో రజాకార్ల కలుపుల్లో 22 మంది యోధులు అమరుల య్యారు. ఆ అమర యోధులు ప్రతి ఎదలో సజీవులు. సెప్టెంబర్ 2 అమర యోధుల దినం. పరకాల ప్రాంత ఆత్మబంధువులు. అందుకే సెప్టెంబర్ 2 ఇప్పటికీ వారిని స్మరించుకుంటూ నివాళులు ఘటించడం ఆనవైతిగా వస్తుంది...

**అది సెప్టెంబర్ 2 1947**

దేశమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికి పోయిం ది. తెలంగాణ గ్రామాలలో రజాకార్ల దాష్టికాలకు అంతులేకుండా పోయిం ది. మహిళల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. దీంతో తెలం గాణ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా తెర మీదకు వచ్చింది. ఉద్యమ నేతల పిలుపు మేరకు సెప్టెంబర్ 2వ తేదీన పరకాల తహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని నిర్ణయించుకున్న ఉద్యమ నేతలు, ప్రతి గ్రామం నుండి ప్రజలకు పెద్ద ఎత్తున తరలిరావా లని పిలుపునిచ్చారు. పోలీసులు అన్ని సమావేశాలను నిషేధించారు, కాని సమీప గ్రామాల నుండి 1,500 మందికి పైగా ప్రజలు భారత జెండాను ఎగురవేయడానికి వచ్చారు.

**జలియన్ వాలాబాగ్ తరహాలో మారణ కాండ....**

పరకాల సమీపంలోని గ్రామాలనుండి భారీ సంఖ్యలో ప్రజలు పరకాల లోని చాపలబండ వద్దకు చేరుకునే సరికి, అక్కడికి వచ్చిన రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కత్తులు , బరిసెలతో ఉద్యమకారులను వెంబడించి ప్రాణాలు తీశారు. నాడు జరిగిన దారుణ మారణ కాండ జలియన్ వాలాబాగ్ ఉదంతాన్ని తలపించేలా జరిగిందని నాటి దృశ్యాలను చూసిన చాలా మంది పెద్దలు ఆనాటి దృశ్యాలను చెప్తుంటే కళ్ళు చెమరుస్తాయి.

**చెట్టుకు కట్టేసి ఊచకోత..**

నెలకొరిగిన ఉద్యమకారులు...నాటి మారణకాండలో రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 22 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో 150 మంది గాయాల పాలయ్యారు. కొందరు ఉద్యమకారులను చెట్టుకు కట్టి మరీ ఊచకోత కోశారు . మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు. ఇళ్ళను తగలబెట్టారు. అత్యంత పాశవికంగా రజాకార్లు చేసిన ఈ దురాగతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఉద్యమకారులు వడ్డేపల్లి వీరయ్య, ఆకుతోట మల్లయ్య, రాజ్ మహమ్మదు లను రంగాపురం లో చెట్టుకు కట్టేసి ఊచకోత కోసి కాల్చి చంపిన ఘటన నేటికీ చాలామంది మర్చి పోలేదు.

**మారణ హోమం కళ్లకు కట్టినట్లుగా అద్భుత నిర్మాణం..**

పరకాల పట్టణంలోని తహసీల్ రోడ్‌లో ఈ అమరధామం ఉంది. రజాకార్ల చేతిలో హతులైన వారి శిల్పాలన్నీ ఇక్కడ ఉన్నాయి. ఒక పిడికిలి ఎత్తి, మరో చేతితో కర్ర పట్టి పోరాటానికి పయనిస్తున్నట్లుగా ఈ విగ్రహాలు ఉన్నాయి. గుమ్మటం పైభాగాన వారిని చెట్టుకి కట్టి చంపిన దృశ్యాలు, వారి దేహం నుంచి తూటా తగిలి రక్తం కారడం, కాళ్లు తెగి పడిన దృశ్యాలను చూస్తే ఒళ్లు జలదరిస్తుంది.ఆ శిల్పాలు, మట్టి మనుష ల బొమ్మలు చూస్తే నరనరాన ఆవేశం పొంగిపొర్లుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధూంధాంకు, ఆట పాటలకు ఇది వేదికగా నిలిచింది. కొన్ని విప్లవ సినిమాలు, సీరియల్స్ షూటింగులకు నిలయంగా మారింది. పర్యటకులు నిత్యం వందల సంఖ్యలో ఇక్కడకు వస్తుంటారు.



## రెడ్డీస్ట్రీట్‌లో మహా అన్నప్రసాద వితరణ

**జనగామ కల్చరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డివీధిలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ సమితి మండపంవద్ద సోమవారం మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు. సోమవారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సిహెచ్.మల్లారెడ్డి-భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో గణనాథుని ఆశీర్వచనాలు పొందిన అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రతీసంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం.జమున, జె.సంధ్య, సిహెచ్.మంగ, సిహెచ్.తిరుమల, ఎల్.లక్ష్మి, జి.జ్యోతి, వి.పుల్లమ్మ, ఎం.విజయ, రేణుక, ఎస్.భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లజెండాలతో బీఆర్ఎస్ నిరసన

**నర్మెట, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



ఆదేశానుసారంతో కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా సోమవారం మండలకేంద్రంలో చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు యూరియా అందించని కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్‌పై అసత్యపు ఆరోపణలు చేయడం అభివృద్ధి ప్రదాత కేసిఆర్‌ను కించపరచడం తగదన్నారు. కార్యక్రమంలో మండలశాఖ మాజీ అధ్యక్షుడు నీరటి సుధాకర్, నాయకులు ముప్పిడి ప్రతాప్, సల్మాన్‌రెడ్డి, ఇట్టబోయిన రమేష్, బెడదం సుధాకర్, బానోత్ కృష్ణ, బండి లింగం, రాజు, పరుశురాములు, జయరాం, గట్టయ్య, సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, ముక్కెర మహేందర్, ఎర్రబోయిన రాజు, ముఖ్యరస్వామి, పుట్టా కృష్ణంరాజు, సమ్మయ్య, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నర్మెట, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడంపై డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నర్మెట మండలకేంద్రంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఆదర్శవంతుడిగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, జిల్లా మండలనాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, చెవుల పరశురాములు, వంగ భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పండ్ల బాలనర్స్, అంజయ్య, కూకట్ల చంద్రమోళి, బండిఅశోక్, బత్తుల కరుణాకర్, తిరుపతి, కొలిపాక స్వామి పాల్గొన్నారు.



## రెండుపడక గదుల లబ్ధిదారుల ఆవేదన..

**తరిగొప్పుల, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
తరిగొప్పుల మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇండ్లపై లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో



గ్రామసభ నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆధ్వర్యంలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని, అయితే ఆ సమయంలో ఎమ్మెల్యే టికెట్ విషయంలో ఏర్పడిన గందరగోళం కారణంగా పట్టాల పంపిణీ వాయిదా పడిందని, ఈ మూడు సంవత్సరాల వ్యవధిలో పట్టాలకోసం చాలా ఇబ్బందికి గురయ్యామని, ఊరిలోకి ఎంతమంది ప్రజా ప్రతినిధులకు ఎన్ని విన్నపాలు తెలిపినా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ సమస్యపై కలెక్టర్‌ను కలిసి తమ సమస్య వివరించగా, కలెక్టర్ ఆదేశాలప్రకారం రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిర్వహించారని తెలిపారు. అయితే ఆసమయంలో గ్రామానికి చెందిన కొందరు తమ స్వలాభం కోసం కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని, దీనివలన వాస్తవ లబ్ధిదారులు తమకు రావలసిన పట్టాలను పొందలేక పోతున్నామని గ్రామస్తులు, లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మంచినీల్ల కృష్ణ, రాజమణి, పాశం రవళిక, జొన్న గోని అనిత, మంచినీల్ల అనిత, తాటి శోభ,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెం నవీన్‌ను ఘనంగా సత్కరించిన గ్రామస్తులు

**రఘునాథపల్లి, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
మహబూబునగర్ జిల్లాలో జరిగిన 11వ తెలంగాణ స్పోర్ట్స్ మీట్‌లో మండలంలోని వెల్ది గ్రామవాసి కళ్లెం నవీన్ లాంగ్‌జంప్‌లో ద్వితీయస్థానం



సాధించి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్థులు సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపెద్దలు, యువకులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యతఇస్తూ ప్రావీణ్యం సాధిస్తే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. నవీన్ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుడుగా ఎదిగి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. నవీన్‌ను క్రీడాకారుడిగా తీర్చిదిద్దిన సింగపురం అఖిల్‌ను ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి, కొయ్యడ మల్లేశ్, సింగిరెడ్డి తిరుమలరెడ్డి, గ్రామపెద్దలు పెండ్లి సోమిరెడ్డి, కొయ్యడ యాదగిరి, పెంతల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలి

**తరిగొప్పుల, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
రాబోయే స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతీకార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, గ్రామధ్యక్షుడు పండుగ కనకయ్య అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకుపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి చేరవేసి పార్టీ బలోపేతానికి, రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపుకై కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి.

**వెంకటాపురం ప్రభాత వార్త,**
చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన



ఘటనతో వెంకటాపురం మండలంలో విషాదం చోటుచేసుకుంది. వెంకటాపురం మండలం,బెస్తగూడెం గ్రామానికి చెందిన అట్టం. నరసింహారావు(42) అనే గిరిజనుడు ఆదివారం సాయంత్రం చేపల వేటకి వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగింది. చేపల వేటకు వెళ్ళిన అట్టం.నరసింహారావు రాత్రి అయిన తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఉదయాన్నే బెస్తగూడెం గ్రామ సమీపంలోని వాగు పరిసర ప్రాంతాల్లో వెతకగా మృతదేహం లభ్యమయింది.ఈ ఘటనపై మృతుడి భార్య అట్టం.రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటాపురం కొప్పుల.తిరుపతిరావు తెలిపారు. చేపల వేటకు వెళ్లి మృతి చెందిన మృతుడు అట్టం.నరసింహారావుకి భార్య రాధ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కిష్టబావి గణపతి ఆలయంలో డీసీపీ పూజలు

**జనగామ టౌన్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి బి.రాజమహేంద్ర నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు అనంతరం శ్రీ లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాతలు పోకల నర్సింహులు-బాలలక్ష్మి, కుమారుడు వినయ్ కుమార్-కల్పన నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంను డీసీపీ రాజమహేంద్రనాయక్ ప్రారంభించారు. అనంతరం డీసీపీని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్‌కుమార్, దుబాయ్ శీను. గట్టు దామోదర్, గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి, సంతోష్, శంకర్ ప్రసాద్, బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ, సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కుంకుమ పూజ..



జై వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**మల్హర్ రావు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని సమ్మయ్య పల్లెలో జై వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం ఆవరణలో సోమవారం ప్రహ్లాద్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. సమస్త ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మహిళామణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయకుని పూజించారు. అనంతరం జై వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసరపు భారతి, బూడిద స్రవంతి, కేసరపు సమ్మక్క, ధనలక్షి ్మ, రోడ్డ మల్లమ్మ,రవళి, సౌందర్య, కోమలత, రాజేశ్వరి, పోచమ్మ, పూజిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కళా ఉత్సవ్ కాంపిటీషన్ లో కాటారం గిరిజన కళాశాల విద్యార్థుల ప్రతిభ..

కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ మండల స్థాయిలో నిర్వహించిన ఉన్నత పాఠశాలలో కళా ఉత్సవ్ 2025 (డ్రాయింగ్ 2దీ,3దీ కాంపిటీషన్లో కాటారం గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ బహుమతులు సాదించారు. కాంపిటీషన్లో విజువల్ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్ 2డి సోలో కాంపిటీషన్లో పి. !!ఓపి!! ప్రథమ బహుమతి, విజువల్ ఆర్ట్స్ త్రిడి సోలో లో దేవసోల్ నవీన్ ప్రథమ బహుమరి మరియు విజువల్ ఆర్ట్స్ త్రిడి గ్రూప్ విభాగంలో ఈ. ఓమ్రెడ్డి, దుర్గాప్రసాద్, మణికంఠ, రిషివర్ణ తొమ్మిదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాదించి జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శ్రీదేవి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజువల్ ఆర్ట్స్ కేటగిరీలో మూడు స్థానాలలో ప్రథమ బహుమతి సాదించినందుకు గానూ గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపల్ మాధవి, జానియర్ వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య, చిత్రకళా ఉపాద్యాయుడు ఆడెపు రజనికాంత్ లతో కళాశాల ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు, అద్యాపకులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి..

కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి

కాటారం గిరిజన గురుకుల బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ



**కాటారం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళా శాలను సోమవారం కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి తనిఖీ చేశారు. హాస్టల్ లోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉంచు కోవాలని, మరుగుదొడ్లు, టాయిలెట్లు, త్రాగునీరు విషయం లో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వండిన ఆహారంపై ఎల్లప్పుడూ మూతలు పెట్టాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు ఆమోదం తెలుపాలని వినతి...

కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటీ కాటారం మార్కెట్ యార్డ్ లోని రైతులకు ఉపయోగార్థము 12.09 ఎకరాల స్థలము యందు వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ కాటారం మార్కెట్ యార్డ్ లో మొక్కలు నాటుటకు పరిపాలన ఆమోదం చేయించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.

## సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..

కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త




సిపిఎస్ అంతం పీఆర్ టియు పంతం అనే నినాదంతో పీఆర్ టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగిన మహాధర్నాలో పీఆర్ టియు మండల నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు. పాల్గొన్న మండల నాయకులు ఏ. రవీందర్, అనపర్తి తిరుపతి, టీ. సంపత్, ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. మహాధర్నాలో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావడంతో ధర్నా చౌక్ అంతా జన సంద్రోహరంగా మారిందని, ఉద్యమం మరింత ఉధృతం కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు.

## కళా ఉత్సవ్ తో సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుంది

కాటారం మండల విద్యాధికారిణి శ్రీదేవి

**కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** భారత ప్రభుత్వం విద్యా



మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, ఎన్ సీఈఆర్ టీ సమన్వయంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జడ్పి హెచ్ ఎస్ కాటారంలో మండలస్థాయి కళా ఉత్సవ్ - 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయి విద్యార్థుల దృశ్యకళలు, ప్రదర్శన కళలు, సాహిత్యకళలు వంటి విభాగాలలో ప్రతిభను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు చిత్రలేఖనం, శిల్పకళ, నృత్యం, సంగీతం, నాటకం, జానపద కళలు వంటి రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన అతిథులు మండల విద్యాధికారిణి శ్రీదేవి, కాటారం, ధన్వాడ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సోమలింగం, సునీల్,సతీష్, రాజునాయక్, గండు రాజబాబు, సుదర్శన్, నరివేద్ది సత్యంలు హాజరయ్యారు. ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా గౌరోజు సంతోష్, రామిల్ల రాకేష్, పుల్లూరు నాగేశ్వర్ రావులు వ్యవహరించారు. అతిథులు మాట్లాడుతూ.. ‘కళా ఉత్సవ్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకతతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయికి చాటుకోవచ్చునని అన్నారు. ఈ పోటీలు విజేతలు జిల్లాలో జరిగే కళా ఉత్సవ్ లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలియజేశారు.




## స్థానిక సమస్యలపై కదం తొక్కిన బిజెపి..

స్థానికులకు ఏఎంఆర్ లో ఉపాధి కల్పించాలి ..

రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలి ..

బిజెపి మండలాధ్యక్షుడు బండ శ్రీకాంత్



**మల్హర్ రావు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాలతో పార్టీ మండల శాఖ ఆధ్వర్యం లో స్థానిక సమస్యలైన ఏఎంఆర్ లో యువతకు ఉపాధి, యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందుల పై మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు బండా శ్రీకాంత్ తెలిపారు. తదనంతరం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం వద్ద యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అక్కడ ఉన్నటువంటి రైతులతో మాట్లాడితే ఒక్కో రైతు గత 15 నుండి 20రోజులుగా వస్తూనే ఉన్నామని కానీ మాకు ఒక్క బస్త కూడా ఇవ్వడం లేదని రైతు లు తమ బాధని చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ మాట్లాడుతు ముఖ్యమంత్రి తరువాత ముఖ్యమంత్రి గా వ్యవహరిస్తున్న మంథని నియోజక వర్గం లీలితి శ్రీధర్ బాబు కు రైతులు పడుతున్న గోసలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేద్దామంటే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని అసెంబ్లి కన్వీనర్ మాల్కా మోహన్ రావు, మండల జనరల్ సెక్రటరీ సమ్మయ్య , యువ మూర్చ నాయకులు అశోక్ లను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం దారుణమని శ్రీకాంత్ అన్నారు. స్థానికంగా ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థలు స్థానికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ కమిటీ అధ్యక్షులు , శక్తి కేంద్రం ఇన్చార్జి లు ,మండల ఉపాధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు అంగజాల సంజీవ్, సబావత్ నాగరాజు, శీరీ నిషాన్,తోటపల్లి మహేందర్ రెడ్డి, వేమునురు సతీష్ రెడ్డి, గిట్ల శ్రీనివాస్ రెడ్డి, జంగా నారాయణ , రాళ్ళబండి ప్రశాంత్ ,రాగం విజయ్ కుమార్, తుండ్ల రాజయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి..

మహాదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ నానో యూరియా పై

కాటారంలో ప్లెక్సీల ఏర్పాటు..



**కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ తెలిపారు. సోమవారం కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, డిసిఎంఎస్, పిఎసిఎస్ లతో పాటు ఫర్టిలైజర్స్ దుకాణాలలో నానో యూరియా పై అవగాహన కల్పించే విధంగా ప్లెక్సీలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణమంతా బురదమయం

*నల్లబెల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు కొన్ని పాఠశాలల్లోని ప్రాంగణాలు వర్షపు నీటితో బురదమయంగా విద్యార్థులు నడవడానికి సైతం వీలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికీ పాఠశాల ప్రాంగణం వర్షపునీరుతో బురదమయంగా మారి విద్యార్థులు ఆడుకోకపోవడంతో పాటు నడవడానికి వీలు లేకుండా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులచే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టి బురదమయంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని మొరం మట్టి పోయించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత విద్యాశాఖ వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. మాలన మహానాడు మండల ప్రధాన కార్యదర్శి దారా రవికుమార్. పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా రైతులకు అందించడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



రైతులకు యూరియా అందించడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం గంటల తరబడి సొసైటీల వద్ద లైన్లో నిలబడిన దొరకడం లేదన్నారు. రైతుల పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే దిగుబడులు రావన్నారు. ఒక సెంటర్ ఒక లారీ వస్తే, లారీలో 444 బస్తాలు వస్తే 800 మంది రైతులు యూరియా కోసం లైన్లో నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు. పత్తి, వరి, మొక్కజొన్న పసుపు పంటలకు యూరియా వేయకుంటే ఎగబడి పోయే ప్రమాదంగా మారుతుందన్నారు. పాలకులు ఎన్నికలకు ముందు 420 హామీలు ఆరు గ్యారంటీలతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్క హామి పూర్తిగా నిలబెట్టుకోకుండా మోసం చేస్తూ రైతు పక్షపాతి అని చెప్పి రైతులను నట్టేట ముంచేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి మూడు నెలలు అవుతుంది ఇంత వరకు వేయలేదన్నారు. మండలంలోని 321మంది రైతులకు రెండు కోట్ల 81లక్షల రూపాయల బోనస్ రైతులకు బాకీ ఉందన్నారు. ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. రైతులకు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. 60 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తింప చేయలేదన్నారు. రైతులకు సాకలంలో యూరియా అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు ఊరటి రవి, తోటకూరి రాజు, సింగతి రాజన్న, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, పిండి కుమారస్వామి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌నాయక్, ఒడేటి తిరుపతిరెడ్డి, నల్లబెల్లి శోభన్‌బాబు, కుమారస్వామి, మోర్తాల రాజు, శంకర్, రజినీకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొడి పైడిరాజు తోపాటు రాయరాకుల సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము రెండు కుటుంబాలకు చరో 50 కిలోల బియ్యాన్ని అందజేయడంతో పాటు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండ అశోక్ పార్టీ సీనియర్ నాయకులు మాసంపల్లి ప్రభాకర్ గాజు బిక్షపతి బయనాల సారయ్య భాషాపైన సమ్మయ్య మాసంపల్లి అఖిల్ కన్నబోయిన సురేష్ బాబురావు మురికి రవి పరికి పవన్ బత్తిని హరీష్ గాజుల ప్రభాకర్ దండు సునీల్, పొడేటి కిషోర్ పొడేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన యూత్ సభ్యుడికి ఆర్థిక సాయం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

వాగ్దేవి యువజన కళా సమస్త సలహాదారుడు అయినటువంటి పొడి శెట్టి పైడి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా శ్రీ వాగ్దేవి యువజన కళా సమస్త సభ్యులు 10000 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్, మాజీ అధ్యక్షుడు ఉడత భాస్కర్, ప్రధాన కార్యదర్శి నవీన్, కోశాధికారి కోటి, సభ్యులు శ్రీనివాస్, వేణు, సిద్దు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

*నల్లబెల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త*



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు అని టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ టీజీఈ జేఏసీ పిలుపుమేరకు తమ హక్కుల సాధన కోసం ఉపాధ్యాయులు గళం ఎత్తారు. మండలంలోని శనిగరం ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రహూఫ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ను పునరుద్ధరిస్తామని ప్రకటించి అక్క ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయకపోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ షేర్ మార్కెట్ పై ఆధారపడి ఉంటుందని దీంతో ఎంతో పెన్షన్ వస్తుందని ఉద్యోగులకు తెలియదు అందుకే దీనిని ఆన్ డిపెండెంట్ పెన్షన్ స్కీమ్ అంటారు అని తెలిపారు. షేర్ మార్కెట్లో నష్టాలు వస్తే ఇబ్బందులు ఉద్యోగికి తప్పవని ఆయన గుర్తు చేశారు. కొత్త పెన్షన్ విధానం కోసం కేంద్ర ప్రభుత్వం పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని తీసుకొచ్చిందని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే ఆస్కారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు సి పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నటరాజు సుశీల మంజుల వెంకట్రాజ్యం నరసయ్య శ్రీలత సుల్తానా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని మల్లిపల్లి గ్రామానికి చెందిన శోనబోయిన లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని సోమవారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి యాబై కిలోల బియ్యం అందించారు. ఈ పరామర్శలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షులు బోయిని రంజిత్, నాయకులు, రవి, చిన్న, రాజయ్య, కుంట సాంబయ్య, సోనబోయిన రవి, సోనబోయిన ఐలయ్య, వంగ రమేష్, సాంబయ్య, కుంట ఐలయ్య, ఇట్టబోయిన బిక్షపతి, పొన్నాల మైపాల్, వంగ రాజేష్, ప్రదీప్, శివాజీ, నరేష్, మేర్గు కుమారస్వామి, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



యూరియా కావాలంటూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు సోమవారం పట్టణంలోని అంగడి సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. యూరియా కోసం ఉదయాన్నే పలు గ్రామాల్లోని రైతులు ప్రైవేటు డీలర్ల వద్దకు పోయి యూరియా కావాలని అడుగగా తమకు యూరియా సరఫరా కావడం లేదని చెప్పారు. అదేవిధంగా స్థానిక సొసైటిలో కూడా యూరియా కోసం ఆరా తీయగా ఎక్కడ యూరియా లేకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో ఇరువైపుల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. స్థానిక పోలీసులు వారిని సముదాయించి ధర్నా విరమింప చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తుందని ప్రస్తుతం వరి పంటకు యూరియా వేస్తేనే దిగుబడి వస్తుందని అలాంటిది ఎక్కడ తిరిగినా యూరియా దొరకక పోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అర్ధరాత్రి దంచికొట్టిన వర్షం

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు వర్షం దంచికొట్టడంతో డివిజన్‌లోని పలు గ్రామాలలో చెరువులు, కుంటలతో పాటు వాగులు ఉప్పొంగాయి. పట్టణ సమీపంలోని వట్టెవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గురిజాల గ్రామానికి పోయే లోలెవల్ కాల్వ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచాయి. అదేవిధంగా నర్సంపేట నుంచి మాదన్నపేటకు పోయే లోలెవల్ కాజ్వే ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆయా గ్రామాలలో చెరువుల, కుంటలు, మత్తళ్లు పడి జలకళను సంతరించుకున్నాయి.

## నెక్కొండ నీటిపారుదల ఈఈ గా సురేష్



*నెక్కొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

నెక్కొండ నీటి పారుదల శాఖ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ)గా పడాల సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు అదే నీటిపారుదల శాఖ పరకాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా ఇప్పటివరకు పనిచేస్తున్న సురేష్ కు ఈఈ గా పదోన్నతి లభించడంతో ఆయన పరకాల లో రిలీవ్ అయి నెక్కొండ ఈఈ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్త ఈఈ సురేష్ ను కలుసుకుని అభినందనలు తెలిపిన వారిలో నెక్కొండ నీటిపారుదల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ ,సీనియర్ అసిస్టెంట్ అచ్యుత అనీల్ కుమార్, ఎస్ఏలు ఎం.కరుణాదేవి, హిమబిందుజేఏ రమేష్, టీవో చంద్ర శేఖర్, ఆర్ ఏ కనకరాజం, ఓఎస్ లు నవ్య, లక్ష్మీ, కుమారస్వామి, శ్రీరామ్ లు వున్నారు.

## బస్టాండులో వీధి కుక్కల స్వైర విహారం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

తరచు జనావాసాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరిచి మంచానికే పరిమితం చేసిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. చిన్నపిల్లలను సైతం గాయపరిచి ప్రాణాలు తీసిన సంఘటనలు తరచూ చూస్తున్నాం అయినా వీధి కుక్కల ఫైర్ వివాహం నియంత్రించడంలో పాలకులు నిరక్ష ్యల్లి వహిస్తున్నారని భావుటంగా విమర్శలు వినబడుతున్నాయి. నల్లబెల్లి మండల కేంద్రంలోని నిత్యం జనాలతో రద్దీగా ఉండే ప్రాంతమైన బస్టాండ్ కూడలితోపాటు బస్టాండ్ లో వీధి కుక్కలు పైర విహారం చేస్తూ స్థానికులతో పాటు వచ్చిపోయే ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి.అటుగా వెళ్లే పాదాచార్ల వెంట వీధి కుక్కలు పడడంతో పరుగులు తీస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటు చూసినా వందల సంఖ్యలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా ఉండడంతో చేతిలో కర్ర లేకుంటే వారి పని అంతే అని పేర్కొంటున్నారు. ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటే కుక్కల బెడద ఏవిధంగా ఉంటుందో అని బిక్కు బిక్కుమంటున్నారు. ఈ కుక్కల బెడద మండలంలోని అన్ని గ్రామాలలో సైతం ఇలాగే ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) సూచన మేరకు ఇటు ప్రభుత్వం అటు సంబంధిత శాఖ అధికారులు వీధి కుక్కలను నియంత్రించి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజావాణికి 50 ఫిర్యాదులు

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

కంట్రోల్ రూమ్‌లో అధికారులు 24 గంటలు అందుబాటు.

ఆపత్కాలంలో టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు సమాచారమీవ్వండన్న కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కు తెలియజేస్తూ ధరఖాస్తులు అందజేశారు. అర్జీదారుల ధరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖకు 09, భూ సమస్యలు 08, ఉపాధి కల్పనకు 05, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల ప్రజల నుండి స్వీకరించారు.ర వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ దివాకర్ఖ్మ.ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ఈ నెల 6 తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈతకి వెళ్లొద్దని హెచ్చరించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయ మైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

సకాలంలో యూరియా రైతులకు అందించాలని.

ములుగు కలెక్టరేట్ ముందు ధర్నా అనంతరం వినతి పత్రం.



**ములుగు, సెప్టెంబర్ I, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని రైతాంగమునకు. యూరియా కొరత నివారించాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. ములుగు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అనంతరం కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు అంజద్ భాషా ఆధ్వర్యంలో సోమవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ. ములుగు జిల్లాలోని సన్నధాన్యం బోనస్ డబ్బులు సుమారు 33 వేల క్వింటాల డబ్బులు యాసంగి సందర్భంగా కొనుగోలు చేసిన సన్నధాన్యం బోనస్ డబ్బులు నాలుగు నెలలు గడిచిన. నేటి వరకు రైతులకు చెల్లించకుండా రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిరక్ష ్యం చేయడమే నిదర్శనం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలని యూరియా కొరత సృష్టించి సకాలంలో రైతులకు యూరియా ఎరువులు అందించకుండా. ఆయా పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా. కనీస మద్దతు ధర చట్టం చేయకుండా. యూరియా కొరత సృష్టించి రైతులు వ్యవసాయాన్ని భూమిని వదిలి పెట్టే టట్టుగా వ్యవహరించి. రైతులను నిరాశకు గురిచేస్తూ మోసం చేస్తుందన్నారు. రైతులు ప్రకృతి దాడిని మరియు ప్రభుత్వ దాడిని ఎదుర్కొంటూ. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకు పోతున్నా రన్నారు. కావాలని బిజెపి ప్రభుత్వం కేవలం 11, వేల మెట్రిక్ టన్నులు మాత్రమే యూరియాను అందించి. ఆయా షాపుల్లో బ్లాక్ మార్కెట్ను సృష్టించి రైతులను దగా చేస్తుందన్నారు. కావున ములుగు జిల్లాలోని సన్నధాన్యం బోనస్ డబ్బులు యూరియాను కొరతను నివారించి రైతులను జిల్లా అధికారులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని లేనిచో స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఆయా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన వినతిపత్రం కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు. బానోతు నారాయణ సింగ్ రాజు నాయక్. మంకిడి రమేష్. రవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి

ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో

నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.




**ములుగు, సెప్టెంబరు I, ప్రభాతవార్త :** రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మరియు అన్ని భాగస్వామ్య ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగుల పాలిట శాపమైన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని, ఈ సిపిఎస్ స్కీమ్ లో ఉద్యోగుల ఆర్థిక భద్రత దెబ్బతింటుందని పదవీ విరమణ తర్వాత ఉద్యోగులు దిక్కుతోచని స్థితిలో జీవించాల్సి వస్తుందని, తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సిపిఎస్ అనే మహమ్మారిని పారద్రోలి, రాజ్యాంగం ఉద్యోగులకు కల్పించిన పాత పెన్షన్ హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యుపిఎస్ విధ్నాన కూడా ఆమోదయోగ్యంగా లేదని, యుపిఎస్ విధానాన్ని ఉద్యోగులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే పాత పెన్షన్ స్కీంను అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందో, ప్రభుత్వం మాట నిలబెట్టు కోవాలని, సెప్టెంబర్ 2 న ఉద్యోగ సంఘాలతో జరగబోయే చర్చలలో సానుకూల నిర్ణయం తీసుకొని ఓపిఎస్ అమలు చేయడంలో ఒక కమిటీ ద్వారా కాలయాపన లేకుండా విధివిధానాలను రూపొందించి తక్షణమే పునరుద్ధరించాలని ములుగు జిల్లా తరపున ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ అందరూ ముక్తకంఠంతో ఒకటై సిపిఎస్ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మాట ఇచ్చిన ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని , అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలైనా అన్ని సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిరసన ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జేఏసీ బాధ్యులు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించుటకై ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి తెలియజేయడం కొరకు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనలో టిటియు అధ్యక్షులు సర్వర్ అహ్మద్, యుటిఎఫ్ అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, డి టి ఎఫ్ అధ్యక్షులు ఆదిరెడ్డి, టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, సిపిఎస్ అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యశ్వంత్, టీజీవో అసోసియేషన్ ట్రెజరర్ ప్రకాష్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ సభ్యులు ముఖ్య లాల్ నాయక్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, టీఎన్జీవోస్ బాధ్యులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ములుగు వ్యవసాయ మార్కెట్లో అధికారుల మాయాజాలం

పత్తి కొనుగోళ్లలో అధికారుల గోల్ మాల్

దళారుల నుంచి క్వింటాలుకు రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు

పరికరాల కొనుగోళ్లలోనూ అక్రమాలు

విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

టూ మెన్ కమిటీతో కొనసాగుతున్న విచారణ



**ములుగు, సెప్టెంబరు I, ప్రభాతవార్త :** ములుగు వ్యవసాయ మార్కెట్ లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారానే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. రైతులు పండించిన పత్తి కొనుగోళ్లలో అధికారులు పలు అక్రమాలకు పాల్పడ్డారనే విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో ఆయన సీరియస్ గా తీసుకొని విచారణకు ఆదేశించారు. విచారణ అధికారులుగా ములుగు ఆర్డిఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డిపో మేనేజర్ రాంపతితో టూమెన్ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏళ్ల తరబడి వ్యవసాయ మార్కెట్ కు పాలకవర్గం లేకపోవడంతో అధికారులదే ఇష్టారాజ్యం అయింది. రైతులు పండించిన దానికంటే పత్తిని అదనంగా కొనుగోలు చేసినట్లు రికార్డులో నమోదు చేసినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన పత్తిని దళారులు మార్కెట్కు తీసుకు వచ్చి విక్రయించడంలో క్వింటాల్ పత్తికి రూపాయిలు 200 నుండి 300 వరకు తీసుకొని కొనుగోలు చేశారని విమర్శలు ఉన్నాయి. 2019 నుండి రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేపడుతుంది. ములుగు జిల్లాలో 2019!!20 20 లో 9489 మంది రైతుల నుండి 2,22,974 క్వింటాల పత్తి క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారు. 2020 !!2021లో 5659 మంది రైతుల వద్ద నుండి 1,36,781 క్వింటాళ్ల పత్తి సీసీఐ ద్వారా కొనుగోలు చేశారు. 2022, 2023 రెండు సీజన్లలో రైతులకు ప్రైవేటు వ్యాపారుల వద్ద ప్రభుత్వ ధర కంటే ఎక్కువగా లభించడంతో సీసీఐ కొనుగోలను నిలిపివేశారు. 2023!!2024 సంవత్స రంలో 557 మంది రైతుల నుండి 1,76,128 క్వింటల పత్తిని కొనుగోలు చేశారు. గత సీజన్లో 8,574 మంది రైతుల నుండి 2336 గంటల పత్తిని కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు సమయంలో కేంద్రాలలో వినియోగించే వ్యవసాయ పరికరాలు ఎలక్ట్రానిక్ కాంటాలు, మాయిశ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు టా ర్పలిన కవర్లు, కొనుగోలులో సైతం పలు అక్రమాలకు పాల్పడ్డట్టు తెలుస్తుంది. అధికారుల విచారణలో నిజానిజాలు వెలవడనున్నాయి. కలెక్టర్ ఆదేశం మేరకు విచారణ చేపడుతున్నాం ములుగు ఆర్డిఓ, డి ఎం సివిల్ సప్లై ములుగు వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని విచారణకు ములుగు జిల్లా కలెక్టర్ తమను ఆదేశించినట్లు ఆర్డీవో వెంకటేశ్వర్లు, డిఎం రాంపతులు తెలిపారు. కొద్ది రోజులుగా విచారణ చేపడుతున్నామని మరో 10 రోజుల్లో ఎంక్వయిరీ రిపోర్టును కలెక్టర్కు సమర్పిస్తామని వారు పేర్కొన్నారు.

# ఇన్చార్జి డిఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటియు జిల్లా అధ్యక్షుడు




**ములుగు, సెప్టెంబరు I, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా సిద్దార్థ రెడ్డిని నియమిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో సిద్దార్థ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సర్వార్ అహ్మద్ ఇన్చార్జి డిఈఓ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మావోలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్ల కలకలం

సంచలనం రేపిన ఈవాల్ పోస్టర్ల వ్యవహారం.,
ఆ మూడుగ్రామాల్లో ఎందుకు వెలిసినట్లో?
కాల్వపెల్లి, బయక్కపేట, ఊరట్టం, గ్రామాల్లో అలజడి,
ఆదివాసి యువజన సంఘం పేరున వాల్ పోస్టర్లు,

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 01)** మావోయిస్టులకు వ్యతిరేకంగావాల్ పోస్టర్లు వెలియడం ఏజెన్సీలో కలకలం రేపింది.ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా కర పత్రాలు ఆమూడు గ్రామాల్లో పడవేయడం వెనుక అంతర్యం ఏమిటో అనేది ప్రశ్నార్థక మైెందంటున్నారు. మండలంలోని మారుమూలగ్రామాలైన కాల్లపెల్లి, బయక్కపేట, ఊరట్టం లలో గోడలకు రోడ్డుపై కూర్చునే బల్లలపై ఈవాల్ పోస్టర్లు వెలిసినట్లు సమాచారం. విశ్వాసనీయ వర్గాలకథనం ప్రకారం ఎడతెరిపి లేకుండా వర్షాలుకురుస్తున్నాయి. ప్రజలంతా బయాందోళనలో బిక్క,బిక్కుమంటు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వరదముంపు ఎక్కడ సంబవిస్తుందో అనే ఆలోచనలో ఉన్నారు. రాత్రికి రాత్రే మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలిసి అందులో పలు అంశాలను తెలిపారు ఆదివాసి యువజన సంఘం పేరున ఈపోస్టర్లు ఉండటం గమనార్హంగా ఉందంటున్నారు. ఈవిషయం అప్పుడేజిల్లాలో దావనంలా వ్యాపించింది. సంచలనం కలిగిస్తుంది. మావో యిస్టులకు సహకరించవద్దని, సమా జానికి



మావో యిస్టులు ఏమిచేేదు. అడవిలోకి వెల్లి ఏమిసాదించారు? అని ప్రశ్నించారు. అంతేకాకుండా సమా జాన్ని ఏమి ఉద్దరింటారో తెలపాలని అన్నారు ఇన్ పార్మర్లపేరుతొ ఎంతోమంది అమాయక ఆదివాసి యువతీ, యువకులను హతమార్చించి నారన్నారు. ఇదిలా ఉండగా ఈమూడు గ్రామాల్లోనె ఈసంఘం పేరున మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు దర్శనం విమవ్వడం ఆశ్చర్యం వేస్తుంది. ఉన్నట్టుండి ఇప్పుడు ఈవాల్ పోస్టర్లు వెలియడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అంతేకాకుండా ఈపోస్టర్లు వెలియడంతో ఆగ్రామాల్లోనె కాకుండా మండలం, జిల్లావ్యాప్తంగా మళ్లీ ఏమి ఉపద్రవం ముంచకొస్తుందో అనేభయందోళనలో ఏజెన్సి ప్రజలు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిదులు ఉన్నట్లు తెలుస్తుంది, పోలీసులు కుడా ఈపోస్టర్లపై తెల్సుకుంటున్న సమాచారం.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి.

*మంగపేట సెప్టెంబర్1, ప్రభాత వార్త.*

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ సోమవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది ఎ హామీలను పూర్తిగా ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తుంది ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వాడ వాడలా ,పల్లె పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ మహిళకు నెలకు 2500 వందలు రూపాయలు, సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ,నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం, ఎటుపోయినవి అని, అలాగే





తులం బంగారం, మహిళలకు స్కూటీలు, యూరియా కొరత, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసా న్ని, ప్రజలకు వివరించాలి,ఈ మోసపూరిత గ్యారంటీ హామీ పథకాలు ప్రజలకు వివరిస్తూ అలాగే తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు వచ్చిన ఎన్నికలు మన కొరకు ఈ అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తూ మండలంలో 25 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలి అని కార్యకర్తలను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

## ఎన్నికల హామీని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సీపీఎస్ విధానంను రద్దు చెయ్యాలి.**
**ఉద్యోగ జేఏసీ నాయకులు పల్లె నాగరాజు పోడెం సమ్మయ్య**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 1:** ఉద్యోగుల పట్ల శాపంగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం విధానాన్ని వెంటనేరద్దు చెయ్యాలని ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పల్లె నాగరాజు, పోడెం సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినోత్సవం సంద ర్భంగా సోమవారంఏటూరునాగారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పల్లె నాగరాజు, పోడెం సమ్మయ్య మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని ,కానీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా,





ఎన్నికల హామీని విస్మరించిందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.2004 సెప్టెంబర్ 01 తర్వాత నియామకం అయినా ఉద్యోగులు అందరూ సీపీఎస్ పరిధిలోకి వస్తారనీ, రాష్ట్రంలో సుమారు 2.2 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్ పరిధిలో ఉన్నారన్నారు . ఇప్పటి కైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం సాంబయ్య,బి రాజు, వెంకటేశ్వర్లు, సూర్య, సతీష్,జాకిర్ అలీ, రవి,రాములు, రాజుకుమార్, రమాదేవి, జయశ్రీ, మాధవి,రజిత, జ్యోతి, పద్మశ్రీ, మీనమ్మ తదితరులుపాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ ఓల్డ్ బ్రాహ్మణపల్లి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ.

*. మంగపేట సెప్టెంబర్1, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలోని ఎంపీపీ ఎస్ ఓల్డ్ బ్రాహ్మణపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర రాజేందర్ అధ్యక్షతన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు అవసరాలు ఉన్నాయని సామాజిక వేత్త,సోషల్ వర్కర్, అయిన కర్రీ రామ్మోహన్ను సంప్రదించగా వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ కు ఈ విషయం చెప్పగా మునిగాల రాకేష్ తన స్నేహితుడు అయినట్టువంటి (అమెరికాకు చెందిన)వెంకట్ సుశాంత్ పిప్పళ్లకి ఈ విషయం తెలియచేయగానే తన పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు రూపాయలు 3000 విలువచేసే స్టేషనరీస్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ద్వారా అందజేశారు.. తదుపరి ఉపాధ్యాయులు పిల్లలు, పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు, సుశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి కోడెల నరేష్ , రాకేష్ లు మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు మా ఈ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి సహకరించినచో ఇలాంటి బీదవారికి మీ పేరు మీద ఎన్నో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. మాకు సహకరించే దాతలందరికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.







## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐ.పి.ఎస్.**



**ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం పోలీస్ సబ్ డివిజన్ లో ఉన్న గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాజేడు, వెంకటాపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ వాగులు,కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్నవని,అదే విధంగా ఎగువ భాగం నుండి భారీగా వరదనీరు వస్తుండటం వలన గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్నందువల గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, జాలర్లు, పడవ నడిపే వారు ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లరాదు.అవసరమైతే పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి.

**మంగపేట సెప్టెంబర్1 ప్రభాతవార్త .**



సెప్టెంబర్ 2 వ తారీకుమంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు నేడు ఉదయం 11.00 గంటలకు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి మంగపేట మండలం లోనిజిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు అన్ని అనుబంధ సంఘాలు (ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, నాయకులు హాజరై విజయవంతం చేయాల్సింది గా కోరారు.

## చెరువులవద్ద భద్రత ఏర్పాట్లు,!

**వినాయక నిమజ్జనానికి అంతా భద్రతా చర్యలు,**

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 01** వినాయక నిమజ్జనం సమీపిస్తున్నది. ఈక్రమంలో మండలంలోని అన్నారం పెద్దచెరువు వద్ద ఈప్రాంతంలోని 8 జి పిలకు చెందిన వినాయక విగ్రహాలను ఈచెరువులోనే ప్రతి ఏ ట ని వ ు జ్జ న ం చేస్తున్నారు. ఈచెరువు లక్నవరం వలెనె పెద్దగా ఉంటుంది ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు చోటు చేసు కోకుండా ఉండెందుకోసం



పస్రా సి ఐ ,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు గుట్టరాళ్లమీదనె కొంతసమయం ఉన్నతర్వాత ఒకొక్క విగ్రహాన్ని చెరువులోకిపంపించే విధంగా యువకులకు, గ్రామస్తులకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు, దామెరవాయి ఊరచెరువు, నర్సాపురం కట్టువాగు, బీరెల్లిచెరువు, మేడారంలోని ఊరచెరువు, జంపన్నవాగు, ఈవిదంగా గ్రామాల వారిగ చెరువులను సందర్శించి పరిశీలించారు, ఆర్మిరమేష్, గ్రామాల్లోని యువకులు ఉన్నారు.

# సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

ప్రభాతవార్త సుబేదారి:

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పెద్ద ఎత్తున్న ర్యాలీ లు, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగస్తులతో బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్ట్ ంట్ వద్ద ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వృధాప్యంలో లక్షలాది ఉద్యోగుల భద్రతాను, కుటుంబాల సంక్షేమంను బలి తీసుకున్న స్కీమ్ సిపీఎస్ అని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించకుండా పారిశ్రామిక ేవేత్తలకు, పెట ్టుబడిదారులకు లాభం చేకూర్చే విదంగా ఉన్న సి పి ఎస్ విధానాన్ని ఉద్యోగులు గత 20 ఏండ్లుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట నాయకులు, జేఏసీ నేత అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పెన్షన్ అనునది ఉద్యోగుల హక్కు అని రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో సి పి ఎస్ ఉద్యోగుల సంక్షేమం, భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో



హనుమకొండ, వరంగల్ జిల్లాల జేఏసీ నేతలు బైరీ సోమయ్య, పెండెంరాజు, గణిపాక రాజ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గాజే వేణు గోపాల్, ఫణి కుమార్, పుల్లూరు వేణు గోపాల్, సదానందం, పనికెల రాజేష్,, కిరణ్ గౌడ్, రఘుపతి రెడ్డి, సదానందం, రాజేష్ కుమార్, హేమ నాయక్, నరేందర్ నాయక్, జగన్ మోహన్ రెడ్డి,, బిక్షపతి, కృష్ణమూర్తి, గోపాల్ రెడ్డి, సర్వర్ హుస్సే న్, సీతారాం, కత్తి రమేష్, శ్యామ్ సుందర్, సాంబయ్య, రాజు, రాజేష్ ఖన్నా, మాధవ రెడ్డి, ఖన్నా, రాజమోళి, సురేష్, భారత్, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి ్ర, మాధవ రెడ్డి, పావని, శ్రీలత, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్సతో పేషెంట్ చెయ్యి కాపాడిన వైద్య నిపుణులు

ప్రభాతవార్త సుబేదారి:

మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అత్యవసర శస్త్రచికిత్స ద్వారా ఒక పేషెంట్ చెయ్యిని విజయవంతంగా కాపాడారు. తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో లోకల్ డాక్టర్ సంప్రదించారు. డాక్టర్ పరీక్షి ంచి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. వెంటనే వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకున్న వెంటనే, డాక్టర్లు డాక్టర్ రవి కిరణ్ కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ మరియు డాక్టర్ ప్రియాంక కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి రక్తనాళాల్లో తీవ్రమైన గడ్డ కట్టడం ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే శస్త్రచికిత్స చేసి రక్తగడ్డలను తొలగించి



రక్తప్రసరణను పునరుద్ధరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారు. ఈ సమయంలో పేషెంట్‌కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడింది. కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్తగడ్డలు ఉన్నట్లు తేలింది. తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్ , బహుళ రక్తగడ్డల సమస్యకు కారణం అనే వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి

రాయపర్తి ప్రభాతవార్తసెప్టెంబర్ 1

రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోతెలంగాణ స్థానిక సంస్థల ఎలక్షన్ లో 50 రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ.. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు ఉద్దేశించిన పురపాలక సవరణ చట్టం, పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును రాష్ట ప్రజా ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన .హర్షం వ్యక్తం చేస్తూ...గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసినా కార్యక్రమం రాయపర్తి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామిఆధ్వర్యంలో జరిగింది. బీసీ సెల్ మండల ముఖ్య నాయకులు, విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని, ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీల మద్దతు ఉంటుందనీ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు, ఏ ప్రభుత్వం చేయలేని విధంగా పురపాలక శాఖ పరిధిలోని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని సంకల్పిస్తునా కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు.

# లాంచ్ గర్ల్స్ సంస్థతో పింగిలి మహిళా కళాశాలఎంఓయూ

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 1

: స్థానిక పింగిల్ కళాశాలలో హనుమకొండ, అంతర్జాతీయ లాభాపేక్షలేని, బాలికలకు ఆర్థిక అవకాశాలను అందించే సంస్థ అయిన లాంచ్ గర్ల్స్ అవగాహన కుదుర్చు కున్నారు. సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులను నైపుణ్యాలు, ఉపాధి మరియు వ్యవస్థాపకతతో సన్నద్ధం చేయడం ఈ భాగస్వామ్యం లక్ష ్యం. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థినులను సన్నద్ధంగా ఉండేలా చూసుకోవ డానికి అధ్యాపక సభ్యులకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి. అరుణ మరియు టాస్క్ కోఆర్డినేటర్ పిడి సుజాత, హెడ్ ఆఫ్ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ బి. చంద్రమోళి మాట్లాడుతూ గర్ల్ బాస్ మైండ్ సెట్‌లు మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా బాలికలను విజయవంతమైన భవిష్యత్తు కోసం సన్నద్ధం చేయడానికి మనస్తత్వాలు మరియునైపుణ్యాలతో సహా వ్యవస్థాపక సామర్థ్యాలను అభివృద్ధి

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను అందజేత

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 1

:మండలం జగన్నధపల్లి , కొత్త తండా, కొండూరు, కొలనపల్లి కొత్తూరు, జయరామ్ తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, సంకినేని ఎల్ల స్వామి, చిలువేరు సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సీమాద్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డి సి లో అతిథి అధ్యాపక పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండసెప్టెంబర్1:

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల( స్వయంప్రతిపత్తి), హనుమకొండలో ఖాళీగా ఉన్న వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులో 2025 2026 వ సంవత్సరానికి అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు 3.9.2025 సాయంత్రం ఐదు గంటల వరకు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గుర్రపు శ్రీనివాస్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కనీస అర్హత. పి. హెచ్. డి, నెట్/సెట్ గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇవి లేని పక్షాన కనీస అర్హత కలిగిన అభ్యర్థుల ప్రతిభ, అనుభవము ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది. నియామక ప్రక్రియ త్రిసభ్య కమిటీ ద్వారా, మౌఖిక పరీక్ష 4.9.2025 నాడు కాకతీయ ప్రభుత్వ కళాశాలలో జరుగుతుంది. బయోమెట్రిక్ , పనిగంటల ఆధారంగానే గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. వారి పనితీరు నచ్చకపోయిన్నా, క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తించినా, వారి స్థానంలో రెగ్యులర్, కాంట్రాక్టు లెక్చరర్లు వచ్చినా ఎటువంటి సమాచారం లేకుండానే తొలగించ బడతారు. మిగతా వివరాల కొరకు9963356835 నెంబర్ లో సంప్రదించగలరు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:



జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య వరంగల్ ఎన్ఐటి కు చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నుండి ఎన్ఐటి వద్దకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య, సభ్యులతో జిల్లా కలెక్టర్, అధికారులు సమావేశమయ్యారు.

# పింగిలి ప్రభుత్వ కళాశాలలో నేత్రదాన అవగాహన సదస్సు

ప్రభాతవ్వార్త విద్యా విభాగం హన్మకొండ సెప్టెంబర్ 1 :

స్థానిక పింగిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ వడ్డేపల్లి నందు సోమవారం రోజున హెల్త్ క్లబ్, డిపార్ట్ మెంట్ ఆఫ్ జువాలజీ మరియు సదాశయ ఆర్గాన్ డొనెషన్ వెల్ఫేర్ ఫ్నౌండేషన్ వారి సంయుక్త ఆధర్వం లో నేత్ర దాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి మాట్లాడుతూ చూపులేని వారికి వెలుగు నిచ్చే దానం నేత్ర దానం అని, ఒక వ్యకి తన రెండు కళ్ళు దానం చేస్తే కనీసం ఇద్దరు వ్యక్తులకు వెలుగునిచ్చి వారి, జీవితాలను మార్చగల రన్నారు. నేత్ర దానం మరియు ఆవయవ దానం యెక్క అవశ్యకతను విద్యార్థిని లకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్ చెబుతూ గత 17 సంవత్సరాల కృషి ఫలితంగా 1530 మంది మరణా నంతరం నేత్రదానం చేసారని, 152 మంది పార్థీవదేహాలను దానం చేసి వైద్య విద్యా పరిశోధనకు తోడ్పద్దారని 90మంది బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి అవయవాలు దానం చేయించి పలువురికి పునర్జన్మను ప్రసాదించి సమాజహితానికి తోడ్పడినామని తెలిపారు. అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమ స్థానం సాధించడం మనందరికి గర్వకారణ మన్నారు. మరో వక్త పురుషోత్తం మాట్లాడుతూ మనమంతా రాజ్యాంగం నిర్దేశించిన 51 ఎ(జి) ఆర్టికల్ ప్రకారం పర్యావరణ పరిరక్షణ, చెట్లను పక్షులను రక్షి ంచడం, జీవవైవిధ్యం పెంపొందించడం, ఆర్టికల్51ఎ (హెచ్) ప్రకారం సామాజిక సేవ చేయడం, విలువలను కాపాడడం , శాస్త్రీయ దృక్పథం, సైన్స్ తో కలిసే జీవన విధానం అలవర్చుకోవడం వలన ఉన్నతంగా ఎదగ వచ్చునని సూచించారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ నేత్ర దాన అవగాహన కల్పించి అపోహలు తొలగించారు ఈ 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని, సదాశయ ఫౌండేషన్ ముద్రించిన కరపత్రాలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోళి, ఆవిష్కరణ చేయగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, మాట్లాడుతూ నేత్ర, అవయవ, శరీర దానాలపై ఎన్నో తెలియని విషయాలు విద్యార్థులకు తెలిపారన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. సుభాషిని, లెక్చరర్స్ డా. లకన్ సింగ్, డా. కల్పన, డా. సంతోషి మరియు విద్యార్థినులు

# పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- సిటీస్కాన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణీలోని పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అదేవిధంగా సిటీస్కాన్ ప్రారంభోత్స వానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సాయంత్రం జిల్లా అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్లతో కలిసి ప్రాధాన్యత అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీస్కాన్ ప్రారంభోత్స వం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లను సంబంధిత వైద్యాధికారులు చేపట్టాలన్నారు. జిల్లాలో పంపిణీ చేస్తున్న యూరియా సరఫరా పకడ్బందీగా జరగాలని, నిరంతరం పర్యవేక్షణలు ఉండాలని వ్యవసాయ అధికారులను, తాసిల్దార్ లను కలెక్టర్8 ఆదేశించారు. వర్షాలు నిరంతరంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్, పింకేష్ కుమార్, ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలి

**తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి. గోవర్ధన్, సుతారి రాములుహనుమకొండలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి సమావేశం**

*హనుమకొండ బ్యూరోసెప్టెంబర్ 1.*

కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ ట్రస్టు బోర్డు కమిటీ నిర్ణయించిన ప్రకారం బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి. గోవర్ధన్, సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కార్యదర్శి రిపోర్ట్ ప్రవేశ పెట్టారు. అనంతరం బి. గోవర్ధన్, సుతారి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ కమిటీలో కార్మిక శాఖ ఆర్థిక శాఖ సమావేశం నందు నిర్ణయించిన ప్రకారం బీడీ కార్మికులకు 6 వేల రూపాయల కనీస పెన్షన్ అమలు చేయాలన్నారు. బీడీ పరిశ్రమపై విధించిన ఆంక్షలను నిలిపివేసి పరిశ్రమలు రక్షి ంచి కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని తగ్గించి, బీడీ కార్మికుల సంక్షేమ నిధి సెస్సు ను యధావిధిగా కొనసాగించి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అలాగే బీడీ ఉపకార వేతనాలు విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా పెంచాలన్నారు. సంక్షేమ దవఖానాలో డాక్టర్లను, సిబ్బందిని పెంచి మందుల స్టాకు ఉంచాలన్నారు. బీడీ కంపెనీలలో నెలలో 26 రోజులు పని కల్పించి ఆకు తంబాకు చేతినిండా ఇవ్వాలని, నాసిరకం తునికాకు సరఫరా చేయడం వలన 1000 బీడీలకు సరిపోక సగం తొట్టి నింపడం జరుగుతుందని, దీనివలన కూలి సగం నష్టపోతున్నమన్నారు. ఈ నాసిరకం తునకకు వాపస్ తీసుకోవాలని, కటింగ్ బేసిక్ పైకి కత్తిరించి ఆవరేజ్ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 2014 కట్ ఆఫ్ తేదీని ఎత్తివేసి 2016 రూపాయల జీవన భృతిని నాలుగు వేల రూపాయలకు పెంచాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, స్థలముండి నిర్మించుకునే కార్మికులకు ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పెంచాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఆల్ ఇండియా బీడీ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ తీర్మానం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లా కేంద్రం జాతీయ కమిటీ సమావేశం డిసెంబర్ 9 మరియు 10 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరుగుతుందన్నారు. ముందుగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన కార్మిక రంగానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్లు తెలిపారు. ఈ జిల్లా నుండి నూతనంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికైన తోట బిక్షపతిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఎఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు కొక్కుల శాంత, కేవీ అనసూయ, కె. గోదావరి, బత్తిని సదానందం, కడారి రాములు, ఎస్ భానుచందర్, తిరునారి లక్ష్మణ్, రాష్ట్ర కోశాధికారి ఎండి ముక్రం, కమిటీ నేతలు అనుకరి అశోక్, డి మహేష్, ఎండి కాసిం, ఆది రంగారెడ్డి, గుంటి రాజేందర్, జగిత్యాల, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, అదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుండి రాష్ట్ర సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో ఎడతెరిపి లేని భారీ వర్షం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షం కురియడంతో వివిధ రకాల పంటలు నీటి ముంపుకు గురవుతున్నాయి. ఇప్పటికే మండలంలో జలాశయాలు, పూర్తిస్థాయిలో నిండుకొని మత్తళ్లు పోశాయి. కాగా ఆదివారం రాత్రి మొదలైన వర్షం సోమవారం మధ్యాహ్నం దాక ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తుండగా చెరువులు, కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. ఎటుచూసిన వరద ప్రవాహం కనిపిస్తుంది.

**-దెబ్బతింటున్న పంటలు....**

కాగా భారీ వర్షాలకు మండలంలోని వివిధ రకాల పంటలు దెబ్బతింటున్నాయని రైతులు అంటున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోని పత్తి, మొక్కజొన్న, మిరప వరిపంటలు నీటి ముంపుకు గురయ్యాయంటున్నారు. విరామం లేని వర్షాలతో ముఖ్యంగా వాణిజ్య పంట పత్తికి తీవ్ర నష్టం వాటిల్లుతుందంటున్నారు. కాగా ముగ్దుంపురం ఉరచెరువు మత్తడితో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి లోలెవల్ వంతెనపై నుండి వరద ప్రవహిస్తుంది. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రోజు ఇలానే ఉంటే రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంటుందంటున్నారు.



# వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.**

**వరద నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలనీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచన.**

**భారీ వర్షాలు,వరద సహాయం పై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

**.ప్రకృతి వైపరీత్యానికి దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణకు ఈ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు.**

**పంట నష్ట పరిహారం పై నివేదిక పంపించాలని ఆదేశాలు.**

**24 గంటలు అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలనీ సూచనలు.**

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

గడచిన నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో, లోతట్టు ప్రాంతాలు జలమయమై, వరద దాటికి రోడ్లు కొట్టుకొని పోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న ఘటనపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షి ంచారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు. అకాల వర్షానికి దెబ్బతిన్న చెరువులు రోడ్ల మరమ్మతులకి యాక్షన్ ప్లాన్ సిద్ధం. ములుగు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు పునరుద్ధరణకు తక్షణమే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించండి. కేంద్ర ప్రభుత్వాన్ని వరదల సహాయం కోసం కోరుతున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనులకు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ, అందుకు సంబంధించిన వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన పంట నష్టం పై ప్రాథమిక అంచనా వేసి, ఆ పంట నష్టానికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల సమాచారంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి. వాతావరణ శాఖ చేస్తున్న సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, పునరావాసం వంటి ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమై విస్తారమైన అటవీ ప్రాంతం కలిగి ఉన్న ములుగు జిల్లాలో చిన్న వర్షాలకు సైతం విద్యుత్ సరఫరా కి ఆటకం కలుగుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలుసిద్ధంగా పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని కలెక్టర్ ను అన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షి ంచాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అన్ని శాఖల అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

జనగామ వార్త

## నేడు ఆరోగ్యశాఖమంత్రిచే సిటీస్కాన్ ప్రారంభోత్సవం

### - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*జనగామ టౌన్, సెప్టెంబరు1 (ప్రభాతవార్త) :*

నిరుపేదలకు మెరుగైన వైద్యచికిత్స అందించే క్రమంలో ఉచితంగా సిటీస్కాన్ సేవలుకూడా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రేపటినుండి అందుబాటులోకి రానున్నాయి.ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమంశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదగా మంగళవారం సాయంత్రం 4.30గంటలకు సిటీ స్కాన్ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అదనపు కలెక్టర్ బెన్షలోమ్‌తో కలిసి పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు.సిటీస్కాన్ ప్రారంభోత్సవం సజావుగా జరగాలని, ఆసుపత్రి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని, దీనితో పాటు ఎప్పటిలాగే శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలన్నారు.వివిధ విభాగాల సిబ్బందికి విధులను కేటాయించి సిటీస్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, సూపరింటెండెంట్ జిల్లా వైద్యశాఖ అధికారి, వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా..

### మహిళా కానిస్టేబుల్‌కు గాయం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన బీజేపీ ధర్నా కార్యక్రమంలో ఓ మహిళ కానిస్టేబుల్‌కు గాయం అయిన సంఘటన సోమవారం నెలకొంది. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టాలని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనే రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జనగామ కలెక్టరేట్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళా కానిస్టేబుల్ రాజకుమారి చేతికి గాయమైంది. కలెక్టరేట్ గేట్ వద్ద నిరసనకారులు గేటుఎక్కే ప్రయత్నం చేయగా బీజేపీ మహిళా కార్య కర్తలను అదుపు చేసే క్రమంలో మహిళా కానిస్టేబుల్ చేయికి గాయం అయ్యింది.

## గ్రీవెన్స్‌లో ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తాం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, సెప్టెంబరు1 (ప్రభాతవార్త) :*

ప్రజలు గ్రీవెన్స్‌లో అందించిన ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా



కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్, పింకేష్‌కుమార్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించి ప్రజల వద్ద నుండి కలెక్టర్ (69)దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్‌డేలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏ.వో. శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

*తరిగొప్పుల, సెప్టెంబరు 1 (ప్రభాతవార్త) :*

తెలంగాణను మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని, అతనికి అవినీతి మరక అంటించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిటీ నివేదికపేరుతో కుట్ర పన్నుతోందని పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ కుట్రలకు నిరసనగా నల్లబ్యాడ్జిలు ధరించి సోమవారం మండలకేంద్రంలో రాస్తా రోకో చేశారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు వెంకట్ రెడ్డి, తాళ్లపెల్లి పోషయ్య, జుమ్మాల్ నాయక్, మాజీ సర్పంచ్‌లు ప్రభుదాస్, మహిపాల్, బుచ్చిరాజు, శ్రీనివాస్, మల్యాల సుధీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, జైపాల్, రాజశ్వర్ గౌడ్, ఏదెళ్లి శ్రీనివాస్ రెడ్డి, నేతుల సత్తయ్య, అంకం శ్రీనివాస్, చింతల దయాకర్, సిరిగిరి కుమార్, కర్ణకంటి వెంకటేశ్వర్లు, కిషన్, పాండ్యాల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణ పూర్తయిన సర్వేయర్లకు ధ్రువీకరణపత్రాలు పంపిణీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 1 (ప్రభాతవార్త) :*

శిక్షణ పూర్తిచేసుకున్న సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్‌లో సర్వేయర్‌గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యంకొండ, సర్వేయర్లు పాల్గొన్నారు.

## జ్యోతినగర్ ఫేస్-2లో వైభవంగా కుంకుమార్చన

*జనగామ కల్చరల్, సెప్టెంబరు1 (ప్రభాతవార్త) :*

జనగామ పట్టణంలోని జ్యోతి నగర్‌ఫేస్-2లో కృష్ణమూర్తి అయ్యగారు ఆధ్వర్యంలో జ్యోతినగర్‌లో నెలకొల్పిన మండపంవద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రతీరోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వసంత ,అరుణ, విజయ రజిత , సుచరిత, హైమ, వనజ, శైలజ, సరిత, సుధారాణి, స్వప్న, ఉమా, హరిత, మనజ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## టీం యువశక్తివారియర్స్- అంబేద్కర్‌నగర్ ఆధ్వర్యంలో గణనాథుడికి గరికపూజ

*జనగామ టౌన్, సెప్టెంబరు1 (ప్రభాతవార్త) :*

టీం యువశక్తి వారియర్స్, అంబేద్కర్‌నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం



సహస్ర నామములతో గరిక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్, కాదునూరి హరీష్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్లాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెద్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్లాలపు దీపక్, వడ్లాలపు కార్తీక్, వడ్లాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్దిరాజు, వడ్లాలపు నితీష్, అజయ్, వార్డుపెద్దలు వడ్లాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్లాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, అర్చకులు మయోజు ప్రవీణ్ కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశం

*రఘునాథపల్లి, సెప్టెంబరు1 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఐదుగురు చొప్పున కమిటీవేసి అభ్యర్థులను ఎన్నుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఎవరి గ్రామంలో వారే అభ్యర్థిని ఎంచుకోవాలని ఎక్కువమంది అభ్యర్థులు ఉంటే సమన్వయ కమిటీ సభ్యులు సమస్యను పరిష్కరిస్తారన్నారు. మండలంలోని 36గ్రామపంచాయతీ సర్పంచులు 15మంది ఎంపీటీసీలు జడ్పిటిసిలను కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతీకార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, ప్రధానకార్యదర్శి కావటి భాస్కర్, జిల్లానాయకులు మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, జిల్లా యువత అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్, మంద రమేష్, గాదె మహేందర్‌రెడ్డి, కంచనపల్లి సొసైటీ చైర్మన్ ఐత జయరాములు, సోషల్ మీడియా కన్వీనర్ నీలం యువరాజు, మార్కెట్ డైరెక్టర్లు తోటకూర రమేష్, బంధ కుమార్, పరిష సిద్దేశ్, బిర్రుమధు, తాటికొండ వెంకటేషియాదవ్, రచ్చ సోమనాథ్, గ్రామశాఖ అధ్యక్షులు మండలనాయకులు, మహిళ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కార్యకర్తలు ఐక్యంగా ఉండి గెలుపుకోసం కృషి చేయాలి

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని శంకరంతండా గ్రామంలో సోమవారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించి త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. -గ్రామ కమిటి ఎన్నిక...



కాగా నూతన గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులుగా భూక్య హనుమానాయక్, ప్రధాన కార్యదర్శిగా జరుపుల శ్రీనులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, ఈర్యనాయక్, చెవ్వ వెంకన్న, భూక్య భాస్కర్, భద్రునాయక్, మజ్జిగ రాంబాబు, అమిరోద్దిన్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, బాలునాయక్, శోభన్, నాని తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

తెలంగాణను సస్యశామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నర్సంపేట రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్ట పైన చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను తప్పుపడుతూ బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారన్నారు. బీజేపీ



కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు, క్లస్టర్ ఇంచార్జిలు కొమండ్ల గోపాల్ రెడ్డి, మోటూరీ రవి, కొడారి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, భుక్య వీరన్న, వల్లలకరుణాకర్, నాయకులు బండారు రమేష్, బోజ్జా యువరాజ్, భుక్య వీరన్న,పెద్ది శ్రీనివాసరెడ్డి, జరుపల వీరన్న, తుత్తూరు రమేష్, అల్లి రవి, కాలే రాజు, చిన్నపెల్లి నరసింగం, పాత్కల కొమ్మాలు, దేశింగరావు, కూకట్ల రవి, ధరావత్ విజయ్, పిట్టల శ్రీనివాస్, బొజ్జ స్వామి, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన మూల రాజేష్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో రాజేష్ గౌడ్ కు ఎడమ కాలు విరిగి చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రాజేష్ గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, తాబెటి లక్ష్మన్ గౌడ్, కాసగాని శివ కుమార్ గౌడ్ తదితరులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన రాజేష్ గౌడ్ వివరాలు రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఆధికారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ గౌడ్ కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వెంటనే 25 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని రమేష్ గౌడ్ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మెయిన్ రోడ్డులో గణేష్ పరపతి సంఘం ఉత్సవ కమిటీ జమాల్పూర్ రమేష్, జీకే రావు, గాజుల సాంబయ్య, మండల , బండారి రమేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ పాల్గొన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు తక్కలపల్లి సోమేశ్వర్, గాజుల రమేష్, ఓమ కర్ణాకర్,సురేష్,విమల్ రాజు, నరేష్, మండల సంతోష్,సబ్బని రాజేందర్, రమేష్,దిలీప్ స్థానిక వ్యాపారులు తదితరులు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గవర్నర్ కోటా ఎంఎల్‌సిలో మళ్ళీ ముదిరాజ్ లకు మొండి చెయ్యి

*నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

ఏ ఎన్నిక అయినా,ఏ పార్టీ అయినా ముదిరాజులను ఓటు బ్యాంకు గా వాడుకొని, అన్యాయం చేస్తున్నారని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఒక ప్రకటణ ద్వారా ఆయన ఆయన మాట్లాడుతూ ఈసారైనా ముదిరాజుల్లో ఎదుగుతున్న యువ నాయకుడు పటాన్ చెరువు కాన్సిట్యూషన్ ముదిరాజ్ ముద్దుబిడ్డ, మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజుకు గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజులకు సముచిత స్థానం ఇస్తుందని భావించిన అది కల్లగానే మిగిలిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన ముదిరాజ్ లని బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చే అంశం ను ఈ అసెంబ్లీ సమావేశాల్లో తేల్చాలని లేకుంటే ప్రభుత్వానికే నష్టం అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ ముదిరాజు జనాభా ఎక్కువగా ఉంటుందో అక్కడ ముదిరాజ్ లకు ప్రియారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సరిపడ యూరియా రాకపోవడంతో రైతుల ఆందోళన

*నెక్కొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం తోపనపల్లి సెంటర్ సొసైటీ రెడ్లవాడ వారి ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తున్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయం అలంకానిపేట బొల్లికొండ వెంకటాపురం తోపనపల్లి రైతులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్లు కట్టారు. అయినప్పటికీ ఎనిమిది గంటల సమయంలో ఒక లోడు యూరియా 444 బస్తాలు రావడం జరిగినది కానీ క్యూ లైన్ లో ఉన్న రైతులు సుమారం 750 మందికి పైగా రైతులు క్యూ లైన్ లో ఉన్నారు సరిపడ యూరియా రానందున పెద్ద మొత్తంలో గందరగోళం నెలకొంది. అంతలోనే పోలీసులు రంగ ప్రవేశంతో లైన్లో ఉన్న రైతుకు రెండు బస్తాల చొప్పున 222 రైతులకు ఇచ్చినప్పటికీ మిగతా 500 మందికి పైగా రైతులందరూ వెనుతిరిగి ఆందోళన కు దిగారు. పోలీసులు కలగజేసుకొని తాత్కాలికంగా కూపన్లని ఇప్పించి వచ్చే లోడులో మీకు యూరియా ఇప్పిస్తామని కొంత మీరే శాంతింప చేశారు ఏదేమైనాప్పటికీ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా ఇవ్వకపోవడం రానున్న సీజన్లో సరైన టైముకు ఎరువులు అందక పంటలు దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉన్నదని గత ప్రభుత్వం ఎరువులు నీళ్లు కరెంటు విషయంలో రైతులకు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా చూసుకున్నది కానీ ఈ ప్రభుత్వం వచ్చిన నాటినుండి నేటి వరకు రైతులు ప్రతి విషయంలో నాన ఇబ్బందులు పడుతున్నారంటూ రైతులు శాపనార్థాలు పెట్టుకుంటూ ఆందోళనకు దిగి నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. రైతులకు మద్దతుగా రాష్ట్ర మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసు రవి, మాజీ వైస్ ఎంపీపి కర్పూరపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవిందర్ రావు, మాజీ సర్పంచ్ గాడుదుల కుమార్, బల్ల వెంకన్న, బొల్లికొండ నవీన్, వినోద్, సొసైటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కట్టయ్యపల్లిలో అన్నదాన కార్యక్రమం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలోని కట్టయ్యపల్లి వార్డులో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు తూటి రజిత శ్రీను దంపతులు చేపట్టిన అన్నదానానికి ఎస్ఐ రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు చెడువ్యసనాలు వీడి సన్మార్గంలో ప్రయణించాలన్నారు. భక్తిబావాన్ని పెంచుకొని శాంతిభద్రతలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాతలు కేతిడి జైపాల్‌రెడ్డి, కరుణ, కందిమల్ల కట్టారెడ్డి, వీరమల్ల సుదర్శన్‌రెడ్డి, గొల్కొండ వంశీ, భూక్య శ్రీనివాస్, చింటు దిలీప్, ప్రేమ్‌చంద్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## జానపద పోటిల్లో కస్తూర్బా బాలికల జయకేతనం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

చెన్నారావుపేటలోని కస్తూ ర్బాగాంధీ బాలికల గురుకులం విద్యార్థినీలు



జిల్లా స్థాయిలో సత్తాచాటారు. ఇటీవలే జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటిలు నిర్వహించారు. ఇందులో విద్యార్థినీలు వైష్ణవి, సిరివల్లి, హాసిని, అపర్ణ, అంఖిత, సిందు, నందిని, పవిత్ర, యశశ్రీ, ఐశ్వర్యలు జానపద నృత్యాల్లో పాల్గొని జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. గైడ్ టీచర్ తేజస్విని సహకారం ప్రోత్సాహంతో విద్యార్థులు ఈ ఘనత సాధించారన్నారు. చదువులతో పాటు తమ గురుకుల విద్యార్థినీలు వివిధ రంగాల్లో ప్రతిభ చాటుకొని ఆదర్శనంగా నిలుస్తున్నారన్నారు. ఈ మేరకు వారిని అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

బాదిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన నాయకుడు అంద్ర రామ్‌రెడ్డి తల్లి అంద్రలచ్చుమ్మ(94) అనారోగ్యంతో మృతిచెందింది. అలాగే బాపునగర్ గ్రామంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొర్ర లచ్చ్యు తల్లి కొర్ర సాక్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామాలకు చేరుకున్నారు. మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల అధికార ప్రతినిధి కృష్ణచైతన్యరెడ్డి, మాజి జడ్పికోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి తదితరులు పాల్గొన్నారు.

# గని కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త,**

భూపాలపల్లి ఏరియా లోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాను సారం చేపట్టిన బాయి బాట కార్యక్రమంలో భాగంగా కేటీకే1 గనిపై భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు నరసింహ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు జోగా బుచ్చయ్య ,రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, బ్రాంచ్ నాయకులు రమేష్ , కె. శంకర్, రవికిరణ్ , ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ , తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రగతిలో కార్మికులు పునాదులుగా నిలుస్తున్నారని, 202425 ఆర్థిక సంవత్సరంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, సింగరేణి ఉద్యోగులు 72 మిలియన్ టన్నుల లక్ష్యం 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి, 96!! టార్గెట్‌ను



చేరుకున్నారని గుర్తు చేశారు. రికార్డు స్థాయి డిస్పాచ్‌ను నమోదు చేయడంలో కార్మికుల కృషి ప్రధాన పాత్ర వహించిందని, వారి శ్రమకు తగిన గుర్తింపు రావాలని ఆయన తెలిపారు. రాబోయే దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని, లాభాల వాటా 35!!ను కనీసం పండుగకు 20 రోజుల ముందుగా ఇప్పించే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పెర్క్స్‌పై ఆదాయ పన్ను మాఫీ కోల్ ఇండియా విధానాన్ని అనుసరించి ఉద్యోగులకూ అదే రీతిలో మినహాయింపు కల్పించాలని కోరారు. 190/240 మస్టర్లను పూర్తి చేసినవారికి తక్షణమే జనరల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలలని కోరారు. నూతన ట్రాన్స్ ఫర్ పాలసీ రద్దు చేయాలని వారు కోరారు. గతంలో లాగే ప్రతి నెలా మెడికల్ బోర్డును నిర్వహించే విధంగా పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసులను తక్షణమే పరిష్కరించాలని కోరారు .మారుపేర్ల మార్పు సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వన్ టైం సెటిల్మెంట్ కింద డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని వారు కోరారు .నూతన బొగ్గు బ్లాక్‌ల కోసం సింగరేణి భవిష్యత్ మనుగడ కోసం అవసరమని సూచించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వెంటనే జెసిసి సమావేశం నిర్వహించాలని కోరారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చెయ్యాలని వారు కోరారు. గనిలో వెంటిలేషన్ లేనందున కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని కోరారు. భూపాలపల్లి ఏరియా హాస్పిటల్స్ లో సరైన స్పెషలిస్ట్ డాక్టర్స్ ,గుండె, నరాలు , కంటి, కిడ్నీ, పిల్లల, ఆర్థో , లంగ్స్ మరియు ఎమ్మారై, అల్ట్రా సౌండ్ స్కానింగ్ వాటికి సంబంధించిన రేడియాలజిస్ట్ వెంటనే నియమించాలనీ కోరారు. ఆప్సెంటిజమును తగ్గించుటకు తగిన ఏర్పాటు చేయాలన్నారు . గని లోని 1 సిమ్ లెవెల్ వరకు ఉన్న మ్యాన్ రైడింగ్ పొడిగించి కార్మికుల నడక శ్రమ ను తగ్గించాలని కోరారు. స్ట్రీట్ లైట్స్ సరిగా వెలగక పోవడం వలన ఇబ్బందులు పడుతున్నందున వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో కేటీకే1ఇంక్లైన్ పిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ భారత్ శ్రీనివాస్, టెంపుల్ కమిటీ చైర్మన్ చెట్టి శ్రవణ్ కుమార్, పిట్ కమిటీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు రాయితీపై వైద్యం అందించాలి.

**భూపాలపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు,కార్పొరేట్ ఆస్పత్రులు,డయోగ్నస్టిక్స్ సెంటర్ లలో 50శాతం రాయితీ పై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ టిఎస్ జేయు(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జిల్లా నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ అహర్నిశలు ప్రజాసేవకు పాటుపడుతున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం,అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం,ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరుగని కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే చాలా ఆర్థికంగా ఇబ్బందులు



ఎదుర్కొంటూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి జయశంకర్ భూపాలపల్లిలోని అన్ని ప్రైవేటు,కార్పొరేట్ ఆస్పత్రులతో పాటు డయోగ్నస్టిక్స్ సెంటర్లలో 50!!శాతం రాయితీతో వైద్య సేవలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగిందని వారు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,బొచ్చు భూపాల్,బొల్లెపెల్లి జగన్,మారపెల్లి చంద్రమోళి,యాంసాని రాజు,ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్,క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తా

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...**

**కోటి 60 లక్షలతో బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రేగొండ సెప్టెంబర్ I ప్రభాతవార్త :** రేగొండ ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని తిరుమలగిరి శివారులోని బుగులోని గుట్టల వద్ద జాతర అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జాతర అభివృద్ధి పనుల కోసం కోటి 60 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న జాతర అభివృద్ధి కోసం ఫారెస్ట్ అధికారులను ఒప్పించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు కోట్ల రూపాయల నిధులతో జగ్గయ్యపేట నుండి బుగులోని జాతర వరకు, నారాయణపురం నుండి, జూబ్లీ నగర్ నుండి జాతర వరకు బీటి రోడ్లు నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని అన్నారు. పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గొడవటాచ లక్షీ ్మనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ఇప్పటికే టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్



విజయలక్షి ్మ, కంజర్వేటర్ ప్రభాకర్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, తాసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఎంపీ ఓ రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజి కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, కోడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, జిల్లా నాయకులు మోడమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి, పట్టం శంకర్, కట్ల చిన్ని, నాయకులు గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, ముడతనపల్లి శంకరయ్య, వావిలాల రమేష్, మేకల బిక్షపతి, బొజ్జం రవి, ఏనుగు రవీందర్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్కం రాములు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## అక్రమ భవన నిర్మాణం సీజ్

**భూపాలపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాత వార్త**

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క భవనపు అక్రమ సెల్లార్ నిర్మాణము, పెంట్ హౌస్ నిర్మాణాన్ని హైకోర్టు తెలంగాణ రాష్ట్రం ఆదేశానుసారం సీజ్ చేయడం జరిగిందని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయపు భవన నిర్మాణ అనుమతులు తీసుకున్న తర్వాతనే వాటి అనుమతులకు తగ్గట్టుగా భవన నిర్మాణాలు చేపట్టుకోవాలని లేనిచో అటువంటి అక్రమ నిర్మాణాలకు తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఈఈ బసవ ప్రసాద్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



భూపాలపల్లి ఇరిగేషన్ డివిజన్1 డిఈగా విధులు నిర్వహిస్తూ ఇంఛార్జి ఈఈగా కొనసాగుతున్న బసవ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.ఆ ఉత్తర్వుల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన బసవ ప్రసాద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బసవ ప్రసాద్ కు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తు కార్యక్రమాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.

## గణేష్ ని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**సిరికొండ యువసేన కందకట్ల రాజుఎస్ ఎస్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**



**రేగొండ సెప్టెంబర్ I ప్రభాతవార్త :** గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని సిరికొండ యువసేన నాయకులు కందకట్ల రాజు అన్నారు. మండల కేంద్రంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్ ఎస్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యజమాని పెరుగు సాయి ప్రకాష్ లావణ్య దంపతుల నేతృత్వంలో వినాయకుని వద్ద గణపతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరికొండ యువసేన కందకట్ల రాజు హాజరయ్యారు. వెంగళ కార్తీక్ పంతులు విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం ద్వారా మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు హైదరాబాద్ బయలుదేరిన పీఆర్టీయూ నాయకులు



**బయ్యారం-ప్రభాత వార్త:**

సీపీఎస్ అంతం పీఆర్టీయూ పంతం అనే నినాదంతో పీఆర్టీయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం సోమవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి బయ్యారం మండలానికి చెందిన పీఆర్టీయు మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత ఫించను విధానాన్ని అమలు చేయాలి అని అన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, పీఆర్సీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ రావు, అజ్మీర కోటేశ్వరరావు, ఉపాధ్యా యులు, తదితరులు ఉన్నారు.

## మృతుడు కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక చేయూత

**గార్ల, సెప్టెంబర్1 ప్రభాత వార్త:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తోటి మిత్రుడు బాదం సురేందర్ కుటుంబానికి తోటి పూర్వ విద్యార్థులు ఆర్థికంగా చేయూత నందించారు. సోమవారం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన దశధిన కర్మలలో ఒకే పాఠశాలలో 1992-1993 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి మిత్రులు పాల్గొని మిత్రుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భం గా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, తోటి మిత్రుడు అతి పిన్న వయస్సు లోనే దూరం కావడాన్ని జీర్ణించుకో లేక పోతున్నామని, అందుకు చింతిస్తూ తమ విచారాన్ని వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పోషించే యజమాని దూరం కావడం తీర్చలేని లోటని, అధైర్య పడవద్దని కుటుంబానికి మనో ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రలు సూత్రపు జయశంకర్, సయ్యద్ నన్నేమియా, తాళపల్లి కృష్ణ, పసుపులేటి రమేష్, గాజుల గణేష్, పిడమర్తి ప్రసాద్, జంగం శ్రీను, మండా రవి, నాగులపాటి ఇస్తారి, దర్బాకుల రాంబాబు, ఉపేందర్, గంగయ్య, కోటయ్య, గురవయ్య, తదితరులున్నారు.

## పాత పెన్షన్ సాధన పోరాట సభకి హైదరాబాదుకు తరలి వెళ్ళిన పెన్షన్ స్కీమ్ యూనియన్ నాయకులు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:**



టి జి జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులో ఆర్టీసీ కళాభవన్ భాగ్ లింగంపల్లి లో తలపెట్టిన పాత పెన్షన్ సాధన పోరాట సభకి సోమవారం మహబూబాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదు అని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలియజేశారు. ముబిన్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫాడ్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు . ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, వి ఎండి రఫిక్, సింగు రమేష్, జి. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులపై కేసు నమోదు

**-మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:**



ఎలాంటి అనుమతులు లేకుండా కలెక్టరేట్ లోకి దూసుకెళ్లాడానికి ప్రయత్నించ్చిన బిజెపి నాయకులపై కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల



ప్రకారం కలెక్టరేట్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడానికి సుమారు 70 మంది బిజెపి కార్యకర్తలు కలెక్టరేట్ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా అక్కడే విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ టౌన్ ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది ఇంతమంది లోపలికి వెళితే గ్రీవెన్స్ డే కు వచ్చిన వారికి ఇబ్బంది కలుగుతుంది, ఎవరైనా ఐదుగురు ముఖ్యులకు మాత్రమే అనుమతి ఇస్తామని చెపుతున్నా పోలీస్ వారి మాట వినకుండా ప్రభుత్వానికి, పోలీస్ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అందరూ ఒకేసారి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ వారు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీస్ వారిని తోసుకుంటూ కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లడానికి ప్రయత్నించి, పోలీస్ వారి విధులకు ఆటంకపరచిన జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ 1) వల్లబు వెంకటేశ్వర్లు, 2) ధార ఇందు భారతి, 3) చీకటి మహేష్ గౌడ్, 4) గూగులోతు రాంబాబు, 5) గూగులోతు మదన్, 6) గడ్డం అశోక్, 7) శ్యామ్ శర్మ, 8) గాదె రాంబాబు ఇతర కొంతమంది బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.


## భక్తిగా తల్లిదండ్రుల పూజోత్సవం

**గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**



స్థానిక మండల కేంద్రంలోని వర్తక సంఘభవనంలో ఏర్పాటుచేసిన గణపయ్య మండపం వద్ద గణేష్ యువసేన ఆధ్వర్యంలో తల్లి తండ్రుల పూజోత్సవం కార్యక్రమాని భక్తిగా ఘనంగా నిర్వహించారు. గణేష్ యువసేన సభ్యుడు కట్టా. రమేష్ వారితల్లి తండ్రులు కట్ట కృష్ణ అరుణ, లను కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి పూలతో భక్తి శ్రద్దలతో ఘనంగా పూజించారు. ఈ సందర్భంగా కట్టా. రమేష్ మాట్లాడుతూ విఘ్నేశ్వర స్వామి ప్రధమ పూజ్యుడు అయ్యే పరీక్షలో గణపతి తల్లిదండ్రులు పూజించి మూడు ప్రదక్షిణలు చేసి ఈ పరీక్షలో విజయం సాధించారు. విఘ్నేశ్వర స్వామి చూపిన మార్గంలో మా తల్లి తండ్రులను పూజించుకోవడానికి అవకాశం కల్పించిన గణేష్ యువసేన కమిటీ వారికి నా ఆహ్వానం మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు అందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో విశాల్, ప్రవీణ్, రమేష్ బాబు, వేణు గోపాల్, కమల్, మనోజ్ కుమార్, కనకశేఖరం, సతీష్, లక్ష్మీ ృ నరసింహారావు, భక్తులు గణేష్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం

**-సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి**

**బయ్యారం, ప్రభాతవార్త:**



బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిసి బిల్లు ఆమోదం పట్ల బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డిహర్షం వ్యక్తం చేశారు. బీసీ బిల్లు ఆమోదానికి కృషిచేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల గురించి పట్టించుకోకపోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో శాసనసభలో ఆమోదించింది. గతంలో పాలించిన వారు బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బీసీ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ మరిచిపోలేరని, బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## అంగన్వాడీ టీచర్ ఉద్యోగం కోసం నిరీక్ష

**-పన్నెండు ఏళ్లుగా మహిళా పోరాటం**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త :**



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం లోని జయ్యారం గ్రామానికి చెందిన గిరిజన మహిళ భూక్య పార్వతి గతం 2013లో అంగన్వాడీ ఉద్యోగానికి ఎంపిక కాగా ఇప్పటి వరకు ఎలాంటి ఆర్డర్ ఇవ్వలేదని సోమవారం ప్రజవాణి లో పిర్యాదు చేశారు. ఈ సందర్భం గా ఆమె తెలిపిన వివరాల ప్రకారం అంగన్వాడీ ఉద్యోగానికి ఎంపిక కావడం తో 28/04/2013 ఇంటర్వ్యూ కి రావాలని సంబంధిత శాఖ నుండి కాల్ లెటర్ కూడ వచ్చిందని ఆ రోజు వెళ్ళి నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించడం జరిగిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు ఎలాంటి ఉద్యోగ అనుమతి పత్రం ఇవ్వలేదని తెలిపింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చోరువ తీసుకోని అట్టి ఉద్యోగం ఇప్పించగలరని కోరారు.

## యువత అభివృద్ధికి ఓరియంటేషన్ కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 1 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో యువత అభ్యున్నతి కోసం శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రతి యువ విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరిజ్యోతి సూచించారు. కళాశాలలో బ్రైట్ ఫ్యూచర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఓరియంటేషన్ కార్యక్రమానికి విద్యార్థులు ఎక్కువగా హాజరుకావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, మహిళా గ్రీవెన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**నర్సింహులపేట, సెప్టెంబర్1, ప్రభాతవా**

రైతులకు యూరియా పంపిణీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పెద్ద నాగారం స్టేజి గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ప్రభుత్వలపై మండిపడ్డారు సోమవారం మండలంలోని పెద్దనాగారం స్టేజి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ప్రతిరోజు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఇప్పటికైనా రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి కొరత లేకుండా రైతులకు కావాల్సిన యూరియా అందించాలని లేనిపక్షంలో రైతుల సమస్య పరిష్కార సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పెద్దనాగరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గుజి వీరస్వామి టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగమల్లు దామోదర్ రెడ్డి మోహన్ రెడ్డి జైపాల్ రెడ్డి రాములు రవి నరసింహారెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# బురద రోడ్లపై నాట్లు వేసి మహిళల నిరసన

**ఇనుగుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవా**

త్తమ ప్రాంతానికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ మండలంలో మహిళలు వరి నాట్లు వేసి నిరసన తెలిపిన ఘటన సోమవారం చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండలంలోని చిన్నముప్పారం గ్రామం పరిధిలోని ఒకటవ వార్డు మంగలి బజారు లో బురదమయంగా మారిన రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ చాలా రోజుల నుండి తమ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని పేర్కొంటూ ప్రజాప్రతిని ధులు, అధికారులకు వివిధ రకాలుగా విజ్ఞప్తులు, వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేదన్నారు కాగా వివిధ రకాలుగా జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లకు వచ్చే వారు రోడ్డు నిర్మాణంపై హామీ ఇస్తూ చివరికి నిరక్ష ్యల్లి చేస్తున్నారని వాపోయారు. వర్షాకాలం వచ్చిందంటే అధ్వానంగా ఉన్న రోడ్డు బురదతో చిత్తడిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# భక్తి భావం పెంపొందించుకోవాలి: టిపిసిసి

**తొర్రూరు సెప్టెంబర్ 01 ప్రభాతవా**

ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలనిటీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.తొర్రూరు పట్టణంలోని 2,14,15వ వార్డులతో పాటు మండలంలోని వెంకటాపురం,హరిపిరాల, పోలేపల్లి, మడిపల్లి, కంటయపాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....వినాయకునికి పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు.వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తామని తెలిపారు. ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత, సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని,ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఫోన్ కోటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, జీనుగా సురేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, చెవిటి సధాకర్, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, అశోక్ రెడ్డి,తూనం శ్రావణ్ కుమార్, బిక్షం గౌడ్, దొంగరి రేవతి శంతదితరులు పాల్గొన్నారు



# ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొర్రూరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం లో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ భూక్య సోములు సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి 69 వ ఆవిర్భావ వేడుకలు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ. ఎల్ఐసి 5 కోట్లతో పెట్టుబడితో మొదలై నేడు 7324.34 కోట్ల లాభంతో ఉందని తెలిపారు, 28 కోట్ల మంది పాలసీదారులు, 14, లక్షల 85 వేల మంది ఏజెంట్లతో , 2048 పైచిలుకు బ్రాంచ్ లతో ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని తెలిపారు. 56 లక్షల కోట్ల స్థిరాస్తులు, 48 లక్షల కోట్ల లైఫ్ ఫండ్ కలిగి భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని కొనియాడారు. భారతదేశంలో ఏకైక ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు ధరావత్ శంకర్, ఉపేంద్ర నరసింహారావు, కళ్యాణ్, శివశంకర్ లతో పాటు లియాఫీ, బ్రాంచ్ సెక్రటరీ పాశం రమేష్,ఉపాధ్యక్షులు బాణాల బిక్షపతి , సీనియర్ ఏజెంట్లు రేగూరి వెంకన్న,ఎల్ల గౌడ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజ్ కుమార్ ,హరికృష్ణ, కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, నాగేశ్వరరావు సోమన్న స్వాతి సిబ్బంది యాకుబ్ పాషా,పాషా తదితరులు పాల్గొన్నారు.






# సదస్సును విజయవంతం చేయండి

**ప్రభాతవార్త సెప్టెంబర్ 1**

జిల్లా కేంద్రంలోని సెప్టెంబర్ 5వ తేదీన జరగబోయే గొల్ల కురుమల యాదవ సదస్సును ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి వర్కింగ్ అధ్యక్షులు మేకల వీరన్న కోరారు. మండల కేంద్రంలో



గొల్ల కురుమల సదస్సు ల గోడ పత్రికను యాదవ సంఘం మండల అధ్యక్షులు చిన్నాల కట్టయ్యతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గొల్ల కురుమ సభ్యులందరూ ఈ నెల 5న జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ లో నిర్వహించే సదస్సుకు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సదస్సు విజయవన్నత చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు దొండ శ్రీను,పూజారి కొమురయ్య,కొట్టం యాకమూర్తి,వల్లంల మురళి,గట్టి గొర్ల వెంకన్న,సోమయ్య,రవి, సంతోష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**నెల్లికుదురు,సెప్టెంబర్ 1,ప్రభాత వార్త**

గణపతి నవరాత్రులలో భాగంగామండల కేంద్రంలోని ప్రసాద్ ఫోటో స్టూడియో ప్రొప్రైటర్,సీనియర్ జర్నలిస్టు సింగరంనాగేంద్రప్రసాద్ స్వర్ణలత దంపతులు వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వారిస్వగృహంలో



నిలుపుకున్న గణపతినిఐదు రోజులు ధూపదీప నైవేద్యాలతో పూజించిసోమవారంగంగమ్మ ఒడిలో అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలోదీక్షి త్,లాలస,తోటసునీల్,దండంపెల్లివెంకట సాయిలు, బూడిద రవీందర్, వెన్ను యాదగిరి తదితరులు ఉన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయాలి

**బచ్చన్నపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి, చిన్న రామంచర్ల, గోపాల్‌నగర్, పడమటికేశాపూర్, లింగంపల్లి గ్రామాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబీకులను సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని



కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పర్వతం నర్సింహులు, అన్నబోయిన రాజు, తాడెం రాములు, మన్నె లక్ష్మి, కల్పన, శాఖ కార్యదర్శి సుధాకర్, గుండా రవి, కొమ్ము శిరీష, రామగళ్ళ సుహాసిని, బోదాసు సుధాకర్, గజ్వేల్ రమేష్ , రాళ్ల బండి కనకాచారి, దండుగుల మురళీకృష్ణ, సీనియర్ నాయకులు రామగళ్ళ అశోక్ పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పాట్లు

## వారం రోజుల తర్వాత వచ్చిన లోడ్లు

## మండలానికి 1332 బస్తాలు

## గూడూరులో స్థానికులకే పంపిణీ

*గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలో యూరియా కోసం రైతుల పాట్లు తప్పడం లేదు. వారం రోజుల తర్వాత గూడూరుకు యూరియా రావడంతో బస్తాల కోసం రైతులు పరుగులు తీసారు. గూడూరులోని ఇద్దరు ప్రైవేటు డీలర్లకు సోమవారం 666 బస్తాల యూరియా కేటాయింపు జరగగా తొలుత గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని రైతులకు మాత్రమే యూరియా పంపిణి చేసేందుకు నిర్ణయించిన వ్యవసాయాధికారులు పోలీసుల సహకారంతో స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో 300 పైచిలుకు రైతులకు టోకెన్లు జారీ చేసారు. అయితే 222 బస్తాలు కేటాయించిన దుకాణంలో అన్ని యూరియా బస్తాలు పంపిణి చేయాగా 444 బస్తాలు కేటాయించిన మరో దుకాణంలో యూరియా పంపిణి చేయలేదు. సాంకేతిక ఇబ్బందుల నేపథ్యంలో యూరియా పంపిణి నిలిచిపోగా ఆరోజు సాయంత్రం వరకు దుకాణం వద్ద పడిగాపులు పడిన రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. ఇదిలా ఉండగా మండలంలోని గూడూరు పిఎసిఎస్ పరిధిలోని అప్పరాజుపల్లి గిడ్డంగికి కూడా సోమవారం 666 యూరియా బస్తాలు కేటాయించగా యూరియా వస్తున్నట్లు తెలుసుకున్న ఆ ప్రాంత రైతులు ఆరోజు ఉదయం నుండే గోదాం వద్ద క్యూ కట్టారు. కాగా సోమవారం గూడూరులో కూడా యూరియా పంపిణి జరుగుతున్న క్రమంలో పోలీసుల సూచన మేరకు మంగళవారం అప్పరాజుపల్లి వద్ద యూరియా పంపిణి చేసేందుకు నిర్ణయించారు. దీంతో క్యూలైన్‌లో వేచి చూసిన రైతులు చివరకు చేసేదేమీ లేక ఇంటిముఖం పట్టారు. ఇదిలా ఉండగా ఈపాస్ ఐడి రాకపోవడం వల్లనే గూడూరులోని ఓ డీలరు వద్ద ఉన్న యూరియా పంపిణి జరగలేదని, మంగళవారం 444 బస్తాలు పంపిణి చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి తెలిపారు.





# రిజర్వేషన్లకోసం సంఘటితంగా పోరాడాలి

*గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

రాష్ట్రంలో 42శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల,కురుమ యాదవులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని టిపిసిసి ఓబిసి వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్‌కురుమ కోరారు. మహబూబాబాద్‌లో ఈనెల 5న నిర్వహించనున్న గొల్ల కురుమ యాదవ సదస్సు వాల్‌పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా సోమవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లా సదస్సుకు జిల్లాలోని గొల్ల కురుమ యాదవులు పెద్దెత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్, మండల ఉపేందర్, కోరె కుమారస్వామి, కిషన్, రామసాని సురేందర్, మల్లేష్, పోతురాజు రవి పాల్గొన్నారు.



# భారీ వర్షానికి పొంగిన వాగులు

*గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మండలంలోని ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తెల్లవారే సరికి వాగులు, కాలువలు పొంగిపొర్లాయి. వరద తాకిడికి కొన్ని చోట్ల కట్టుకాలువలు గండి పడ్డాయి. మండలంలో కురిసిన భారీ వర్షం 7.9 సెం.మీ.గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షానికి చేరిన వరద నీటితో పాకాల వాగు ఉధృతంగా ప్రవహించగా గూడూరు సమీపంలోని వంతెనపై నుండి వాగు పొంగి ప్రవహించింది. దీంతో అప్రమత్తమైన పోలీస్, రెవెన్యూ, పంచాయతి అధికారులు వెంటనే ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేసారు. హెచ్చరిక బోర్డులు పెట్టి వాగు దాటే ప్రయత్నం చేయకుండా కాపలా ఏర్పాటు చేసారు. దీంతో గూడూరు–కేసముద్రం, గూడూరు–నెక్కొండల మధ్య ఈమార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అయితే సాయంత్రం వరకు వాగు ప్రవాహ ఉధృతి తగ్గిపోవడంతో మళ్లీ రాకపోకలు యదావిధిగా కొనసాగాయి. వరద ఉధృతికి మర్రిమిట్ట శివారులోని చంద్రుని చెరువు వరదనీరు వచ్చే మేడపల్లి కట్టుకాలువ సీతానాగారం సమీపంలో గండి పడి నీరు వృధాగా పోయినట్లు ఆ ప్రాంతవాసులు తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతంలోని వాగులు కూడా పొంగి ప్రవహించాయి. పలు మార్గాల్లో కొన్ని గంటలపాటు రాకపోకలు కూడా నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మండలంలోని సీతానాగారం శివారులోని అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం కూడా భారీ వర్షం కారణంగా సోమవారం ఉగ్రరూపందాల్చింది.



# పాత పెన్షన్ విధానాన్ని పునురుద్ధరించాలి

*గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని టిపిటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, దబ్బగట్ల రమేష్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం మండలంలోని దామరవంచ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. చట్ట సభల ప్రజాప్రతినిధులకు మాదిరిగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా పెన్షన్ అమలు చేయాలన్నారు. ఇందుకు అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలన్నారు. సిపిఎస్ విధానం అమలు వల్ల 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కొమాండ్ల కృష్ణారెడ్డి, సిహెచ్ బాలయ్య, కోటి, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.



# మండల ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

*కేసముద్రం సెప్టెంబర్ 1 ప్రభాత*

వాస్తర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి పేర్లను ఎంఈఓ కాలేరు యాదగిరి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వీరికి ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు వేడుకల మందిరంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని, సన్మాన గ్రహీతలు అందరు సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలోబందెల రాజు హెచ్ ఎం, ఎస్ ఏ లు బద్దెపురి అంజయ్య, చీకటి వెంకట్రాం నర్సయ్య,గుంటి కుమార స్వామి, గుడిబోయిన గోపికృష్ణ,మాంకాలి యాకాంబరం, షేక్ మునీర్ అహ్మద్, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం,ఎస్జిటిలు పోతుగంటి సరిత,జె సువర్ణ, జయ్యారపు స్వప్న, తాళ్లపెల్లి రమేష్, కడుదుల శ్రీధర్, సింగారపు ఉపేందర్, శివంగారి సురేందర్, నలబోల రేవతి, బానోత్ హరికిషన్, అయిత ప్రణీత, సి.హెచ్ స్వరూప, తమ్మె శ్రీనివాస్, ఏమ్మార్సీ ఆపరేటర్‌వెన్ను బిక్షపతి, సి ఆర్ పి చీర మురళి లు ఉన్నట్లు తెలిపారు.




# ప్రజాసేవ దార్శనీకుడు రేవూరి

*సంగెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

ప్రజాసేవ దార్శనీకుడు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొల్లెటి మాధవరెడ్డి సంబోదించారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సంగెం మండలంలో ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణి చేసి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించగా మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ చౌరస్తాలోని రైతు వేదికలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న అధ్యక్షతన ఏవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సోమిడి అంజన్‌రావు సారథ్యంలో రెడ్ క్రాస్ సొసైటి ద్వారా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ జనహృదయ నేత ప్రజాసేవే పరమావథిగా జీర్ణించుకొని నిజాయితీ, నిశ్వాస తత్వంతో బడుగు బలహ్రీణ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యలో నిలుస్తూ నిరుపేద కుటుంబాల్లో ఒక సమిదిలాగా వెలుగునిచ్చే ఆశాజ్యోతి అని ఆయన ఎమ్మెల్యే రేవూరిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, గీసుగొండ మండల నాయకులు గోదారి చిన్న, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, మండల నాయకులు మునుకుంట్ల మోహన్, జగన్మోహనచారి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.పాషా, మండల మాజీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు నాంపెల్లి రాంబాబు, నాయకులు రంగరాజు మహేష్‌చంద్ర, గుండ నాగమురళి, ఇటుకాల రాములు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికొండ సన్ని, కిషోర్‌యాదవ్, సీనియర్ నాయకులు కరుజుత్తు గోపాల్, బత్తుల బక్కయ్య, ఇటుకాల సుమన్, ఇటుకాల రాజేందర్, మైనాల రవీందర్, గజ్జల ఏలియా, కత్తి నరేష్, ఇటుకాల పవన్, ఇటుకాల రంజిత్, సోమ్లాతండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు ఈర్య, గుగులోతు రాంజీ పాల్గొన్నారు. ఈ రక్తదా శిబిరాన్ని సంగెం ఎస్ఐ ఎల్.నరేష్ సందర్శించారు.



# సాహిత్యమే సమాజాన్ని వాఖ్యానిస్తుంది

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*

సాహిత్యమే సమాజాన్ని వ్యాఖ్యానిస్తుందని అది సమాజాన్ని మెరుగుపరచడంలో గొప్ప పాత్ర పోషిస్తుందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు అధ్యాపకులు డా.చింతం ప్రవీణ్ కుమార్ రచించిన “సోయి బీసీ ఉద్యమ సాహిత్యం “ పుస్తకాన్ని ఆర్ట్స్ కళాశాలలో ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ పుస్తకం సమాజంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు సంబంధించిన సాహిత్యం బీసీలను మరింత చైతన్యపరచడానికి ఒక సాధనంగా పనికొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్ ఎం.రెహమాన్, డా.అంజన్‌రావ్, డా.పీ.భాస్కర్, డా.కే వీరస్వామి, డా.ఎర్రబొజ్జు రమేష్, డా.సతీష్, డా.జ్యోత్స్న, డా. గిరి ప్రసాద్, డా.ఎ రాజ్‌కుమార్, డా.రమాదేవి, డా.సంజీవ్, డా.సదానందం, డా.కళ్యాణి, డా.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల గోస తీరేది ఎప్పుడు

**అర్ధరాత్రి 12 గంటల నుంచి క్యూ లైన్లు**

**యూరియా బస్తాల కోసం వర్షాన్ని కూడా లెక్కచేయకుండా క్యూ లైన్**

**రోడ్డుపై బైఠాయించి రైతన్నల రాస్తారోకో**

**కేసముద్రం ప్రభాతవార్త :** కేసముద్రంలో రైతు వేదిక ఆవరణలో సోమవారం రైతులు యూరియా కోసం అర్ధరాత్రి 12 గంటల నుంచి వర్షాన్ని లెక్క చేయకుండా క్యూలు కట్టిన బస్తాలు అందడం లేదని రైతులు రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. కేసముద్రం పోలీస్ స్టేషన్ ఎదుట కేసముద్రం నుండి వరంగల్ కి వెళ్లే రహదారిపై రైతులు బైటాయించి రైతులు ఆందోళనకు దిగారు. ఈ రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పంటలు సాగు చేసి యూరియా వేయకపోవడంతో పంటలు దేనికి పనికి రాకుండా పోతున్నాయని, దాదాపు నెల రోజులకు పైగా యూరియా కోసం అకాల వర్షాలకు తడిసి ముద్దయి ఎన్నో ఇబ్బందులు భరిస్తూ యూరియా టోకెన్ల కోసం లైన్ లలో నిల్చున్నా లాభం లేకుండా పోతుందని, ఒక్క యూరియా బస్తా కోసం పూటల తరబడి అన్నం తినకుండా రైతన్నలు,



మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు వాపోయారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం యూరియాను కావలసినంత అందజేసి యూరియా కోసం రైతన్నలు పడే తిప్పల నుండి రైతాంగాన్ని కాపాడాలని దేశానికి వెన్నుముక రైతే రాజు అని అంటారని చెప్పుకోవడానికి పనికొస్తుందని చేతల్లో మాత్రం లేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు డిమాండ్ చేశారు.



# దొరల పట్టాలను రద్దు చేయాలి..

## కలెక్టరేట్‌లో నిమ్మగూడెం గిరిజన రైతుల ధర్నా..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

దొరల పట్టాలను రద్దు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం మహాముత్తారం మండలం నిమ్మగూడెం రైతులు ధర్నా చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో 1956 సంవత్సరంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి 900 ఎకరాలు కేటాయించగా గిరిజనులు, హరిజనులు, బలహీన వర్గాలకు చెందినవారు సాగు చేసుకుంటున్నారు. ఆ కాలంలో సర్వేయర్ జగన్నాథ రావు నిజామాబాదుకు చెందిన అటవీశాఖ అధికారి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియజేయకుండా, వారి బంధువుల పేర్ల మీద 600 ఎకరాలు పట్టాలు చేసుకున్నారన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగలేదని, అక్రమంగా చేసుకున్న దొరల పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న గిరిజన, హరిజన, బలహీన వర్గాలకు చెందిన వారికి పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కలెక్టరేట్ను ముట్టడించడంతో ఉద్రిక్త పరిస్థితిలు ఏర్పడ్డాయి. పోలీసులు అడ్డుకొని రైతులను కలెక్టర్ కు కలిపించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులుపీక కిరణ్, ఐ త బాపు ఆదివాసి సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లాల కో కన్వీనర్, హట్కర్ తారాబాయి మాజీ సర్పంచ్ కండెల సమ్మక్క, తడస్ల దాసు, హట్కర్ కిషన్, వాంకుడోత్ రాజారాం, ఆవుల రాజేందర్, జాడి రాజేష్, ఆరిగిళ్ల కవిత, 150 మంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్‌లో ఎస్సి, ఎస్టి కమీషన్ ఛైర్మెన్...

**హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్ 1.ప్రభాత వార్త.**

ఎన్పీడీసీఎల్‌లో ఎస్సి, ఎస్టి ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ , రోస్టర్ పాయింట్స్, బ్యాక్ లాగ్ వెకన్సీ సమస్యలపై చర్చించడానికి నేడు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, మెంబర్లు కుర్సం నీలా దేవి, రాంబాబు నాయక్, జిల్ల శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.... చాల విషయాలు ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని అన్నారు. అసోసియేషన్ నాయకులు తమ సమస్యలు నివేదించిన పుస్తకాన్ని నెల రోజులలో యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పరిష్కారం కానీ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రస్థాయిలో జరిగే సమావేశంలో కూడా చర్చిండం జరుగుతుందని అన్నారు . కమిషన్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని మీకోసం పనిచేస్తామని ఈ సందర్భంగా వివరించారు. ఎటువంటి సమస్యలు ఉన్న హైదరాబాదులో ఉన్న కమిషన్ కార్యాలయానికి విచ్చేసి సమస్యలు తెలపాలని కోరారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కొరకు ఎన్పీడీసీలో లైజనింగ్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పర్మనెంట్ నెగోషియన్ కమిటీ (శివిది) సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు రోస్టర్ పాయింట్లను తనిఖీ చేసుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అంతకు ముందు ఎన్పీడీసీ ఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్డీ సి. ప్రభాకర్ ఎన్పీడీసీఎల్ లో అవలంబిస్తున్న విధి విధానాలను కమిషన్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ల ప్రకారం నియామకాలు , పదోన్నతులలో ఎస్సీ,



ఎస్టీ లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ , రోస్టర్ పాయింట్స్ ను విపులంగా నివేదించారు. ఈ నివేదనలో విన్నవించారు . తదనంతరం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దానయ్య మాట్లాడుతూ ... ఎన్పీడీసీఎల్‌లో న్యాయ పరంగా, రాజ్యాంగ బద్దంగా పరిష్కరించాల్సిన సమస్యలను కమిషన్ కు నివేదించారు. అలాగే ఎస్టీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ ... ఫుల్ టైం ఆఫీస్ బేరర్ అనుమతి ఇవ్వాలని కోరారు . అలాగే నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబెర్ వచ్చినప్పుడు పరిష్కరించాల్సిన సమస్యలు చాల ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కమిషన్ కు నివేదించారు . అలాగే ఆనందం , రాందాస్ నాయక్ వారు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కుంటున్న సమస్యలను కమిషన్ కు నివేదించారు .పై వాటికీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్డీ శ్రీ సి. ప్రభాకర్ సమాధానమిస్తూ ... కమిషన్ సూచన మేరకు సమస్యల పరిష్కారం కొరకు సీఎండీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు , వి. మోహన్‌రావు, వి. తిరుపతి రెడ్డి, సి. ప్రభాకర్, సి.ఈ లు : కె . మాధవ రావు , జియం లు : గిరిధర్ , శ్రీ కృష్ణ , శ్రీనివాస రావు , జాయింట్ సెక్రటరీ : కె . రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ అవార్డు అందుకున్న యుగేందర్.



**చిట్యాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన జన్నె యుగంధర్ జాతీయ అవార్డును అందుకున్నారు. భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీచార్జ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండేషన్ ఛైర్మన్ ఆకుల రమేష్ సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటుడు జనార్దన్ రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో అవార్డు అందుకున్నట్లు యుగంధర్ తెలిపారు. కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్యా వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, భ్రూ ణ హత్యలు, ఎయిడ్స్, లాంటి పలు అంశాలపై వాటిలో నాటకాల ద్వా రా, ప్రజలను చైతన్యం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అవార్డుకు సహకరించిన స్ఫూర్తి సేవా సంస్థకు యుగంధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన కావ్య..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కాస్యెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి శ్రీ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గారు హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య గారు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టంమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.



# మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికితతో పేషెంట్ చెయ్యి కాపాడిన వైద్య నిపుణులు

**ప్రభాతవార్త సుబేదారి:** మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అత్యవసర శస్త్రచికిత్స ద్వారా ఒక పేషెంట్ చెయ్యిని విజయవంతంగా కాపాడారు తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో లోకల్ డాక్టర్ సంప్రదించారు. డాక్టర్ పరీక్షి ంచి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. వెంటనే వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకున్న వెంటనే, డాక్టర్లు డాక్టర్ రవి కిరణ్




కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ మరియు డాక్టర్ ప్రియాంక కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి రక్తనాళాల్లో తీవ్రమైన గడ్డ కట్టడం ఏర్పడినట్లు గుర్తించారు.

వెంటనే శస్త్రచికిత్స చేసి రక్తగడ్డలను తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారు.ఈ సమయంలో పేషెంట్‌కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడింది. కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్తగడ్డలు ఉన్నట్లు తేలింది.తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్ , బహుళ రక్తగడ్డల సమస్యకు కారణం అనే వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించారు.

## పాడే మోసిన బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్

*రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 1*



పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝూన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు, ఈరోజు రాయపర్తి మండలం, సూర్య తండా గ్రామంలో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ చక్రు నాయక్ సతీమణి గుగులోతు పికిలి గారు ఆనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళులర్పి ంచి, అంతిమయాత్రలో పాల్గొన్న తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాట ోత్ హామ్యా నాయక్ ఈ కార్యక్రమంలో.. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సాహసి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

*ప్రభాతవార్త సుబేదారి:*



లయన్స్ క్లబ్ సాహసి ఆధ్వర్యంలో అడ్వకేట్ కాలనీ గణేష్ మండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణాలను పోయడమే కాకుండా ఆరోగ్యాన్ని ఇస్తుంది. అని జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య గారు తెలిపారు. ఈ శిబిరంలో సాహసి క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి మాధవి, లయన్ సభ్యులు, కాలనీ వాస్తవ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మరియు రీజినల్ కోఆర్డినేటర్ దుస్స శివశంకర్ గారు, జోనల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య గారు, సాహసి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రక్త దానం చేసిన వాళ్ళకి ఎంజీఎం హాస్పిటల్ తరఫున ధ్రువీకరణ పత్రాలని అందజేశారు.

## సూర్య తండా గణపతి ఉత్సవ కమిటీలకు అందించిన హమ్యా నాయక్

*రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 1*

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝూన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. ఈరోజు రాయపర్తి మండలం, సూర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని, 11 గణేష్ ఉత్సవ కమిటీలకువిరాళంగా అందించిన. తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నా యక్ ఈ కార్యక్రమంలో.. సూర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బాన్యా నాయక్, మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ మానవత్ రవి, మరియు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డీసీ లో హెల్త్ క్లబ్ వారి అవగాహన సదస్సు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 1 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ జాతీయ సేవా పథకం మరియు హెల్త్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు " డ్రగ్స్ వినియోగం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిసోకే ప్రమాదాలు నివారణ చర్యలు" అనే అంశముపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ద్వారా ఎయిడ్స్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. రిసోర్స్ పర్సన్ ఈశ్వర్ మాట్లాడుతూ ఎయిడ్స్ నాలుగు కారణాల ద్వారా వ్యాపిస్తుందని రక్త మార్పిడి ద్వారా, తల్లిదండ్రుల ద్వారా, డ్రగ్స్ వినియోగం ద్వారా మరియు అరక్షి త సెక్స్ విధానాల వల్ల సోకుతుందని, ఎయిడ్స్ బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త తీసుకోవడమే కాకుండా, ఇరుగుపొరుగు వారిని, సమాజంలోని యువతను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సీతారాం, డాక్టర్ గన్ సింగ్ డాక్టర్ సంధ్యారాణి హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రోహిణి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీలత ,డాక్టర్ ఎల్ ఇందిరా దేవి, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ రవికుమార్ ,డాక్టర్ ఉమాదేవి !!అధ్యాపక బృందం వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భమున విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కరపత్రాల పంపిణీ చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు కలిసి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. పట్టణంలోని బస్టాండ్ మొదలుకొని అంబేద్కర్ విగ్రహ కూడలి ప్లెక్సీ లు, కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలు సేవా కార్యక్రమాలతో సంబరాలు జరిపి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సేవాద జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చిన్నాల గోనద్ ఎండి రంజాన్ అలీ ఒంటేరు రామ్మూర్తి సారయ్య మాజీ కౌన్సిలర్లు నల్లల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, పంచగిరి జయమ్మ, రాజు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, మెరుగు శ్రీశైలం, ఒంటేరు రామ్మూర్తి, ఈర్ల చిన్ని పట్టణ కమిటీ సభ్యులు వేణు, ఒంటేరు శ్రవణ్, దార్న వేణుగోపాల్, దుబాసి వెంకటస్వామి, పసుల విజయ మాజీ జెడ్పిటిసి పాడి కల్పన దేవి ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లీగల్ సెల్ ఆధ్వర్యంలో...పరకాల బార్ అసోసియేషన్ హాల్ లో లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెరుగు శ్రీనివాస్, దొగ్గెల రమేష్, కాశి రాజు సురేష్ కుమార్, తడక సురేష్, ఇంజపురి చంద్రమోహన్, నాగుల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ భాస్కర్ సేవలు చిరస్మరణీయం

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*



పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ సేవలు చిర స్మరణీయమని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ సహాయ సంచాలకులు జిల్లా పశువైద్యాధికారి గా పదోన్నతి పై పెద్దపల్లి జిల్లా కు వెళ్ళిన సందర్భంగా ఎంపీడీఓ ఆంజనేయులు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం లో ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ విజయ భాస్కర్ బదిలీ బాధాకరం కానీ పదోన్నతి పై వెళ్లడం సంతోష దాయకం అని అయన పని చేసిన 6 మాసాలలో మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చాకచక్యంగా పరిపాలన సాగించారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కె విజయ భాస్కర్ మాట్లాడుతూ పరకాల మండలంలో పంచాయతీ రాజ్ శాఖ లో సుదీర్ఘ అనుభవం కలిగిన టీం లీడర్ యంపిడీఓ పెద్దిఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారని తనకు ప్రత్యేక అధికారిగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశారని ప్రశంసించారుఅనంతరం ఆయనను యంపిడీఓ, కార్యాలయ, ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా మెమెంటో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీరాం, పశు సంవర్ధక శాఖ అసోషియేషన్ ప్రతినిధులు కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, కార్యదర్శులు సుమలత రిజ్వానా శ్రీనివాస్, ప్రవీణ్ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత కుసుమ ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## విజయ భాస్కర్ సేవలు చిరస్మరణీయం

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*

పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ సేవలు చిర స్మరణీయమని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ సహాయ సంచాలకులు జిల్లా పశువైద్యాధికారి గా పదోన్నతి పై పెద్దపల్లి జిల్లా కు వెళ్ళిన సందర్భంగా ఎంపీడీఓ ఆంజనేయులు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం లో ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా మెమెంటో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీరాం, పశు సంవర్ధక శాఖ అసోషియేషన్ ప్రతినిధులు కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, కార్యదర్శులు సుమలత రిజ్వానా శ్రీనివాస్, ప్రవీణ్ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత కుసుమ ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని, ఆ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూర్, దామెర, గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన గ్రామ పార్టీ సమావేశాలపై గ్రామాల వారీగా వారు సమీక్షి ంచారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టే ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో ముందుకుసాగి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్, దామెర, గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేడీసీ లో హెల్త్ క్లబ్ వారి అవగాహన సదస్సు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 1 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ జాతీయ సేవా పథకం మరియు హెల్త్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు " డ్రగ్స్ వినియోగం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిసోకే ప్రమాదాలు నివారణ చర్యలు" అనే అంశముపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ద్వారా ఎయిడ్స్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. రిసోర్స్ పర్సన్ ఈశ్వర్ మాట్లాడుతూ ఎయిడ్స్ నాలుగు కారణాల ద్వారా వ్యాపిస్తుందని రక్త మార్పిడి ద్వారా, తల్లిదండ్రుల ద్వారా, డ్రగ్స్ వినియోగం ద్వారా మరియు అరక్షి త సెక్స్ విధానాల వల్ల సోకుతుందని, ఎయిడ్స్ బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త తీసుకోవడమే కాకుండా, ఇరుగుపొరుగు వారిని, సమాజంలోని యువతను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు కలిసి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. పట్టణంలోని బస్టాండ్ మొదలుకొని అంబేద్కర్ విగ్రహ కూడలి ప్లెక్సీ లు, కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలు సేవా కార్యక్రమాలతో సంబరాలు జరిపి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సేవాద జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చిన్నాల గోనద్ ఎండి రంజాన్ అలీ ఒంటేరు రామ్మూర్తి సారయ్య మాజీ కౌన్సిలర్లు నల్లల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, పంచగిరి జయమ్మ, రాజు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, మెరుగు శ్రీశైలం, ఒంటేరు రామ్మూర్తి, ఈర్ల చిన్ని పట్టణ కమిటీ సభ్యులు వేణు, ఒంటేరు శ్రవణ్, దార్న వేణుగోపాల్, దుబాసి వెంకటస్వామి, పసుల విజయ మాజీ జెడ్పిటిసి పాడి కల్పన దేవి ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని, ఆ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూర్,దామెర, గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన గ్రామ పార్టీ సమావేశాలపై గ్రామాల వారీగా వారు సమీక్షి ంచారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టే ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో ముందుకుసాగి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఆత్మకూర్,దామెర,గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హన్మకొండ బస్ స్టాండ్ లో పిక్ పాకెటింగ్ చేసిన మహిళా దొంగ అరెస్ట్

### హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

*సెప్టెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



సోమవారం హనుమకొండ బస్టాండ్ లో ములుగు జిల్లా గొల్లవాడ గ్రామానికి చెందిన మహిళ ప్రమీల హాస్పిటల్ లో చూపెట్టుకుందామని హైదరాబాద్ వెళ్ళుటకు హనుమకొండ బస్టాండ్ కి వచ్చి, బస్సు ఎక్కుతుండగా రద్దీ సమయం చూసి ఆమె భుజానికి వేసుకున్న పర్సులో నుండి 75 వేల రూపాయలు ఒక గుర్తు తెలియని మహిళా దొంగిలించినట్టు గ్రహించి వెంటనే కేకలు వేయగా అక్కడే పెట్రోలింగ్ చేయుచున్న ఎస్సై కిషోర్ మరియు హన్మకొండ ఇంటర్ సెప్టార్ పోలీసులు వెంటనే బస్టాండ్ మొత్తం తనిఖీలు చేపట్టగా ఒక మహిళ అనుమానాస్పదంగా పారిపోతుండగా పట్టుకున్నారు. అనంతరం విచారించగా ఆమెది మహారాష్ట్ర నాగపూర్ కి చెందిన సరిఫ బాయి సురేష్ మంకార్, ఆమె బ్యాగ్ ని చెక్ చేయగా అందులో దొంగిలించిన 75000/ రూపాయలు నగదు ఉన్నాయి, తర్వాత ఆమెను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఆమెపై గతంలో హైదరాబాదులో ఇదే తరహా దొంగతనం కేసు నమోదు అయినట్టు తెలిసింది. మహిళ ఫిర్యాదు మేరకు ఎస్సై కిషోర్ కేసు నమోదు చేసి అట్టి మహిళ నిందితురాలని రిమాండ్ కు తరలించినారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ బస్టాండ్లో ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు బస్సులో సీటు గురించి ఆలోచిస్తూ తమ ఫోన్లు, పర్సుల గురించి ఆలోచించరు, ఇదే అదునుగా భావించి దొంగలు బస్సు ఎక్కే క్రమంలో ప్రయాణికుల ఫోనులు పర్సు లను దొంగలిస్తారు, కావున ప్రయాణికులు తమ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 15 లోగా ఇన్స్పైర్ నామినేషన్లు పూర్తి చేయాలి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 1:*

హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి సోమవారం తన కార్యాలయ గదిలో జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాసస్వామితో పాటు ఇన్స్పైర్ మండల కోఆర్డినేటర్ల తో నిర్వహించిన సమీక్షాసమావేశంలో మాట్లాడుతూ పలురకాలసమస్యలకు విద్యార్థుల ద్వారా సృజనాత్మక వైజ్ఞానిక పరిష్కారాలను కనుగొ నెందుకు ఎంతగానో దోహదం చేస్తుందని, విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లకు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ఆన్లైన్ ద్వారా నమోదు చేయుటకు ఈ నెల15వ తేదీ తుది గడువుగా ఉన్నందున ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తప్పని సరిగా 6 నుండి 10వ తరగతి విద్యార్థులుగల పాఠశాల నుండి ఐదు నామినేషన్లు మరియు 11,12 వ తరగతులుకల పాఠశాలలు అదనంగా రెండు నామినేషన్లను నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రైవేటుయాజమాన్య పాఠశాలలు తప్పనిసరిగా వారి విద్యార్థుల కోసం ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని పాఠశాలలు ఇన్స్పైర్ నామినేషన్లను సకాలంలో నమోదు చేయించాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారులతో చరవాణి ద్వారా సమావేశం ఏర్పాటుచేసి మండల కేంద్రంలోని సిబ్బందితో పాటు మండల ఇన్చార్జి మరియు పాఠశాల సముదాయ ఇంచార్జి ఉపాధ్యాయులను సమన్వయం చేసి జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఇన్స్పైర్ ప్రాజెక్టు ప్రతిపాదనల నమోదును గడువు కంటే ముందే పూర్తి చేసేటట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

# ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొని అంబేద్కర్ బాటలో పయాణించాలి

### దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి.

*హసన్ పర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని నడవాలని, ఆయన బాటలో దళితుల ఆభ్యునతికి నడిచిన రౌతు రమేష్ కృషి మరువలేనిదని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారం ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బాలాజి గార్డెన్ లో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ విద్యుత్ ఉద్యోగానికి పదవి విరమణ,సన్మాన సభకు ముఖ్యాఅధిదిగా హజరైన బక్కివెంకటయ్య రౌతు రమేష్, ప్రమీల దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తరతరాలుగా బానిసత్వం లో మునిగిపొయిన ఎస్సీఎస్టీ ల విముక్తికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జీవితాంతం పొరాటం చేశారన్నారు.ప్రశ్నించే తత్వం లేకపొతే సమాజ మనుగడలేదన్నారు.చదువే సమాజ మార్పు కు దోహదం చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి రౌతు రమేష్ ఎదిగివచ్చాడన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రౌతు రమేష్ జీవితం మొదలు పెట్టి జర్నలిస్టు గా,ఉద్యోగిగా పని చెస్తునే దళిత ఉద్యమం లో క్రియాశీల కంగా పనిచెస్తున్నాడన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి,రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్,రాముబాబు నాయక్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిసిసి ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గోని రౌతు రమేష్ ను ఘనంగా సన్మానించారు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఎసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సింగారపు రవి ప్రసాద్, బొర్ర సంపూర్ణ, కొమ్ముల కరుణాకర్, మేకల అనిత,చుంచు నరేష్, జిల్లా నాయకులు పసుల దాసు,దోమ కొమురయ్య,చిలువేరు స్వామి, మొగిళి,వివిధ సంఘాల నాయకులు బండి ఆశోక్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్వోన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

*ఐనవోలు,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం చేకూరుతుందని కాం గ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు.అసెంబ్లీ సమావేశం లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఏకగ్రీవ తీర్మా నంతో ఆమోదించడం పట్ల హ ర్షిస్తూ మండల కేంద్రంలో మం డల పార్టీ ఆధ్వర్యంలో నాయ కులు,కార్యకర్తలు,బీసీ నాకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వ హించారు.42 శాతానికి ఆమో దం తెలిపిన సందర్భంగా రా హుల్ గాంధీకి,మల్లికార్జున కార్గే ,మీనాక్షి నటరాజన్,సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీల రిజర్వేషన్ అమ లుకు కేబినెట్ శ్రీకారం చుట్టిం దన్నారు.సామాజిక న్యాయం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్య మవుతుందన్నారు.కాంగ్రెస్ బ లహీన వర్గాల హక్కుల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల నాయ కులు పోలపల్లి బుచ్చిరెడ్డి,కొ త్తూరు సునీల్,రహీం పాషా, గిరిక రాజు,చిరంజీవి,అను ముల రవి,రావుల రవికుమార్, బరిగెల భాస్కర్,పల్లకొండ ర మేష్,మాజీ సర్పంచులు జన్ను కు మారస్వామి,కత్తి దేవేందర్ గౌడ్,రహీం,పైండ్ల సంపత్,శ్రీని వాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 19 మందికి ఎడిసి ప్రమోషన్లురీజినల్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎడిసిలు

*సెప్టెంబర్ 1, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో 19 మంది కండక్టర్, డ్రైవర్లు ప్రమోషన్స్ పొందారు. సోమవారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఎడిసి ప్రమోషన్స్ కౌన్సిలింగ్లో 19 మంది డ్రైవర్, కండక్టర్ లకు ప్రమోషన్స్ ఇచ్చినట్లు రీజినల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత నెలలో మొదటి లిస్టులో 63 మంది ప్రమోషన్స్ ఇచ్చామని సోమవారం జరిగిన సెకండ్ లిస్టులో మరొక 19 మంది డ్రైవర్ కండక్టర్లకు ప్రమోషన్స్ కల్పించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్స్ పొందిన వివిధ డిపోలకు చెందిన డ్రైవర్, కండక్టర్లు రీజినల్ మేనేజర్ డి. విజయభాను కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ డి సి ప్రమోషన్స్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను తో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు (ఆపరేషన్) భానుకిరణ్, ఎకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పిఓ సెక్షన్ సూపరిన్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పరకాల డిపోలో గ్రీవెన్స్ సమావేశం

*పరకాల సెప్టెంబర్ 1 (ప్రభాత వార్త)*

పరకాల ఆర్టీసీ డిపోఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తొలి గ్రీవెన్స్ సమావేశం జరిగింది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి ఎల్ గోవర్ధన్ నాయక్, ఈ ఆర్ ప్రసాద్ తొలుత డిపో ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గ్రీవెన్స్ సమావేశంలో డిపో కార్యదర్శి ఈ ఆర్ ప్రసాద్ డిపో సమస్యలు, కార్మికులు సమస్య ల పై విజ్ఞప్తి చేశారు. డిపోలో డ్రైవర్లు, కండక్టరు అత్యధికంగా ఓ. ఆర్ ఉండడం వలన డిపో ఓ. ఆర్ తగ్గుతుందని అందుకు కొత్త డ్యూటీ చార్టులు వేయాలని కోరారు. డ్యూటీ చార్టులతో సర్వేస్ పై పట్టు పెరుగుతుందని, డిపో ఓ. ఆర్ పెంచడంలోదోహదపడుతుందని సూచించారు. డిపో మేనేజర్ రాంప్రసాద్ స్పందించి డిపో యొక్క క్రూను పరిశీలించి త్వరలో డ్యూటీ చాటు వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుల ప్రతి సమస్యను పరిష్కరిస్తారని సానుకూలంగా స్పందించడంతో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎల్ గోవర్ధన్ నాయక్, ఈ. ఆర్.ప్రసాద్, పి. సురయ్య డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎఫ్ రాజశ్రీ , ఎస్ టి ఐ కృష్ణకుమారి, సుధాకర్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. రవీందర్, సునీత, నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

*ధర్మసాగర్ సెప్టెంబర్1(ప్రభాతవార్త):*

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని ధర్మసాగర్ సిఐ ఏ ప్రవీణ్ కుమార్ అన్నారు.ధర్మసాగర్ మండల పరిధిలోని గణేష్ మండప విగ్రహ నిర్వాహకుల కు విగ్రహ నిమజ్జనం పై అవగాహన సదస్సును సోమవారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ గణేష్ మండప విగ్రహ నిర్వాహకులకు పలు నిబంధనలతో కూడిన సూచనలు చేశారు.నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలనీ ఏసీపి కేటాయించిన ప్రత్యేక నెంబర్ వాహనంపై ప్రదర్శించాలని ఒక్క విగ్రహంకు ఒక వాహనంకు మాత్రమే అనుమతించబడుతుందనీ నిమజ్జనం రోజున డీజే మ్యూజిక్ సిస్టం వాడటం నిషేధం అని వాహనంలో మద్యం సేవించిన వారు ఉండరాదనీ వాహనం నడిపే డ్రైవరు ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా నడపాలనీ వాహనం ప్రార్థన స్థలాల దగ్గర లేదా మార్గంలో నిలపరాదనీ ఊరేగింపులో భానసంచవాడరాదనీ పోలీసులు ఇచ్చే సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగించాలని గణేష్ నిమజ్జనం రోజు పాటించవలసిన నిబంధనలు తెలియజేయజేశారు. ఈ సదస్సులో ధర్మసాగర్ ఎస్ ఐ లు షేక్ జానీ పాషా నరసింహారావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షు డు సమ్మెట మహేందర్ గౌడ్

ఐనవోలు,ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం చేకూరుతుందని కాం గ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు.అసెంబ్లీ సమావేశం లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఏకగ్రీవ తీర్మా నంతో ఆమోదించడం పట్ల హ ర్షిస్తూ మండల కేంద్రంలో మం డల పార్టీ ఆధ్వర్యంలో నాయ కులు,కార్యకర్తలు,బీసీ నాకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వ హించారు.42 శాతానికి ఆమో దం తెలిపిన సందర్భంగా రా హుల్ గాంధీకి,మల్లికార్జున కార్గే ,మీనాక్షి నటరాజన్,సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీల రిజర్వేషన్ అమ లుకు కేబినెట్ శ్రీకారం చుట్టిం దన్నారు.సామాజిక న్యాయం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్య మవుతుందన్నారు.

## రేబల్లె గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

మా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో పంచాయతి కార్యదర్శి పంచగిరి శివకు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 11 వసంతాలు దాటిన రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధిపై పాలకులు చిన్నచూస్తున్నారన్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి గ్రామాభివృద్ధికి పాలకులు సహకరించడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. రేబల్లె గ్రామం నుండి పోనకల్‌కు వెళ్లే రోడ్డు అభివృద్ధి చేయాలని ఎన్ని సార్లు పలకులకు చెప్పుకున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. రేబల్లె ఎస్సీ కాలనీ నుండి వాగు వరకు రోడ్లు నిత్యం వ్యవసాయ పనుల కోసం ఎడ్ల బండ్లు రైతులు, కూలీలకు ఉపయోగపడే ఈ మూడు రోడ్లు మార్గాలకు అభివృద్ధికి నోచుకోక పోవడం లేదన్నారు. గ్రామ ప్రధాన వీదిలో సైడ్ డ్రైనేజి లేనందున ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీసీ




రోడ్డు లేనందు వర్షపు నీరు నిలిచి ప్రజలు నడువడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలోని వీదులు అపరిశుభ్రంగా తయారయ్యాని, బ్లీచింగ్ ఫౌడర్ చల్లడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మా గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరి చేసి గ్రామాభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ వినతిపత్రంలో మాజీ సర్పంచ్‌లు మహ్మద్ హుస్సేన్, గీసపాక కొమురయ్య, పేరబోయిన ఐలోని, కోటేశ్వర్, సిరిబొమ్మల భాస్కర్, చందర్‌రావు, లాల్‌మహ్మద్, చేరాలు, సుధాకర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

*ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 1 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలోని అల్మిని కమిటీ హాల్లో ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కేయూ ఎన్నో కొత్త ప్రయోగాలకు నిలయముగా మారిందని, అందులో భాగంగా ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఏర్పాటు కూడా ఒకముఖ్య ఘట్టంగా చెప్పవచ్చునన్నారు. ఈ అసోసియేషన్ దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,తమిళనాడు, కర్ణాటక, కేరళ పాండిచ్చేరిలో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలో రాజనీతి శాస్త్రానికి సంబంధించిన, సెమినార్లు వర్క్‌షాప్స్ డిబేట్స్ ద్వారా సమాజంలోని రాజకీయాలు ప్రస్తుత రాజకీయాలు భవిష్యత్తులో సమాజానికి అవసరమైన



సూచనలు సలహాలు చేసుకుంటూ సంస్థ మరింతగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బిఓఎస్ డాక్టర్ గడ్డం కృష్ణ, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వాడపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలమాకుల కొమురయ్య ,ఉపాధ్యక్షుడు డాక్టర్ సోమలింగం, సంయుక్త కార్యదర్శి నరేష్ కుమార్, కోశాధికారి కల్లేపల్లి ప్రశాంత్ , కార్యవర్గ సభ్యులు డాక్టర్ శ్రావణ్ కుమార్ గుండు సురేష్ , లీలావతి బిట్ట, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు

## దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలి

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త సెప్టెంబర్01*

సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ బి, పంచాయ్ తీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజేక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సి న మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు,ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లానుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,దేవరకొండ ఏ ఎస్ పి మోనిక,ఆర్డీవోలు,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,మున్సి పల్ కమిషనర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



## వర్షాలు వల్ల జరిగిన నష్టం అంచనాలు రూపొందించి సమర్పించాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:*

సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మానవ నష్టం,పశు నష్టం,కూలిన ఇండ్లు,ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి, రహదారులు, లో లెవల్ కల్వర్ట్ లు, బ్రిడ్జిలు దెబ్బతినడం జరిగిందని, అలాగే పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ లాంటి వాటిపై నష్టం అంచనా వివరాలను,వరదల వల్ల పొలాలలో ఇసుక మేటలు పెట్టడం, పంట నష్టం, మిషన్ భగీరథ పైప్ లైనింగ్ కి జరిగిన నష్టాలు , మున్సిపాల్టిలలో జరిగిన నష్టాలపై నివేదికలు సమర్పించాలని, పునరావాస కేంద్రాలకి సంబందించిన వివరాలు, ఇరిగేషన్ అధికారులు కాల్వలు, చెరువులు, మైనర్ మేజర్ ప్రాజెక్ట్ ల కి చెందిన నష్టం వివరాలని క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ !! బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజేక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సి న మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ !! బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు

## టీబీ వ్యాధిని గుర్తించేందుకు పరికరాన్ని వినియోగించుకోవాలి

.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ..

రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన టీబీ పరికరం ఆవిష్కరణ

*నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 1:*

జిల్లా వ్యాప్తంగా టీబీ వ్యాధిగ్రస్తుల కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన టీబీ గుర్తింపు పరికరాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారుపరీక్ష పరికరాలు అందుబాటులో లేవన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే రవాణా సౌకర్యం, ఉచిత వైద్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, ఎల్టీ స్వప్న, సధ్యారాణి, ఏఎన్ఎంలు సరస్వతి, ప్రభావతి, విజయలక్ష్మి, సరిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఖాల అడవుల్లో భారీగా గంజాయి పట్టివేత

–సుమారు 800 కేజీలు, రెండు కోట్ల విలువ చేసే గంజాయి

*ఖానాపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాఖాల అభయరణ్యంలో చిలుకమ్మనగర్ గ్రామ శివారులో భారీగా గంజాయి పట్టుకున్నారు. సోమవారం పోలిసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహనంలో సుమారు 800 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిసింది. భారీ ఎత్తున గంజాయి పట్టుబడటంతో వాటిని ఉన్నతాధికారుల సమక్షంలో పంచనామా నిర్వహిస్తున్నట్లు తెలిసింది. దీని విలువ సుమారు 2 కోట్ల పైగా ఉంటుందని అంచనా. ఈ విషయంపై పోలిసులకు సమాచారం కోరగా ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. భారీ ఎత్తున గంజాయి పట్టుబడటంతో చీకటి పడే వరకు కూడా వాటిని తూకం వేసే ప్రక్రియ కొనసాగుతుంది. తెలిసిన సమాచారం ప్రకారం ఒక వాహనాన్ని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గంజాయి ఎక్కడి నుండి ఎక్కడికి వెళుతుందో తెలియాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నా కూడా స్మగ్లర్లు ఇంత పెద్ద ఎత్తున గంజాయి తరళిస్తున్నారంటే వీరికి ఎవరైనా అండదండలు ఉన్నాయనే కోనంలో ఆలోచించాల్సి న విషయం కూడా ఉంది.

## ఆంగ్ల సాంఖ్యాక శాస్త్రవిభాగాలలో హరితహారం



*ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 1 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆంగ్లం, సాంఖ్యకశాస్త్ర విభాగంలో పెద్దఎత్తున హరితహారం కార్యక్రమం చేపెట్టారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆవరణంలో రకరకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.మేఘన రావు, సాంఖ్యక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ జె.శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ బి. దీపా జ్యోతి, నిర్మల, హరికృష్ణ, రాజ్ కుమార్, సతీష్, నందు, బోధనేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.